
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల 20
మంగళవారం | 29-8-2017

పల్లెల్లో పదవుల సందడి మొదలైంది. ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రభుత్వం ప్రకటించిన పథకాలను సద్వినియోగం చేసుకోవడం, పంటల సాగు మొదలుకొని ధరల నిర్ణయం వరకు రైతులను సంఘటితం చేసేందుకు ఈ ప్రక్రియ మొదలు పెట్టింది. సెప్టెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు రైతు సమితులను ఏర్పాటు చేసే విధంగా మంత్రులకు ఆయా జిల్లాల ఇన్‌చార్జిలుగా బాధ్యతలను అప్పగించింది. మంత్రి కేటీఆర్‌కు సిరిసిల్లతో పాటు జగిత్యాల జిల్లాను అప్పగించారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు నామినేటెడ్ పద్ధతిలో జరిగే ఈ ప్రక్రియలో 2,901 మంది రైతులు ఆయా సమితుల్లో స్థానం పొందనున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల



పల్లెల్లో పదవుల సందడి..

- అన్నదాతల్లో నామినేటెడ్ చర్చ
- గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రైతు సమన్వయ సమితులు
- జిల్లాలో ఏర్పాటు కానున్న 171 గ్రామ, 13 మండల సమితులు
- మొత్తం 2,901మంది రైతులకు అవకాశం
- సెప్టెంబర్ 1 నుంచి 9లోగా పక్రియ పూర్తి
- గులాబీ నేతల చుట్టూ గ్రామపెద్దల చక్కర్లు
- మంత్రి చెప్పిన వారే ఖరారు

9



పోస్టర్ విడుదల చేస్తున్న జేసీ యాస్మిన్ బాషా

మహిళలకు మరింత భద్రత..

- అమల్లోకి టోల్ ఫ్రీ నెంబర్ 181
- జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌బాషా

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల 9

ఆరు వారాల్లో తేల్చండి..



- చెన్నమనేని పౌరసత్వంపై కేంద్ర హోంశాఖకు సుప్రీంకోర్టు ఆదేశం

◆ వేములవాడ 7

దేశ భాషలందు తెలుగు లెస్స

- నేడు తెలుగు భాషా దినోత్సవం

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల 9

అ ఆ ఇ ఈ

కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రంపై..

టాస్క్‌ఫోర్స్ దాడులు..

- తయారీ చేసిన పదార్థాల సీజ్
- నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

◆ సిరిసిల్ల రూరల్ 7

కలెక్టరేట్ సోమవారం ధర్నాలతో దద్దరిల్లింది.. సమస్యలు పరిష్కరించాలంటూ వివిధ సంఘాలు జిల్లా కేంద్రానికి తరలివచ్చాయి.. జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆందోళనలు నిర్వహించారు. వీరి ధర్నాకు అఖిలపక్ష పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు.. సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు రోడ్డెక్కారు.. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించాలని సీపీఐ నాయకులు ధర్నా చేశారు. తమను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజకులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. గురుకుల పాఠశాలను తరలించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, రేషన్ డీలర్‌ను తొలగించాలని చీకోడ్ గ్రామస్థులు ఇలా పలు సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తాయి..

కలెక్టరేట్ ఎదుట వెల్లువెత్తిన

నిరసనలు..



కేజీబీవీ ఉపాధ్యాయుల ధర్నాలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ కార్యదర్శి నర్సింహారావు

- సమస్యలు పరిష్కరించాలంటూ కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల మహాధర్నా
- సీపీఎస్ రద్దు చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు..
- ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించాలని సీపీఐ..
- గురుకుల పాఠశాలను తరలించాలని విద్యార్థుల తల్లిదండ్రులు..
- ఎస్సీ జాబితాలో చేర్చాలంటూ రజకులు..
- రేషన్ డీలర్‌ను తొలగించాలంటూ చీకోడ్ గ్రామస్థుల ధర్నాలు

3,9



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రజకులు

సెలవుల అనంతరం

పోస్టింగ్ నిబంధనలు...

జగిత్యాల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగులు వివిధ కారణాలతో సెలవులో వెళ్లి ముగిసిన తర్వాత ప్రధాన కార్యాలయంలో పోస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకుని కొంతకాలం వేచి ఉంటే దాన్ని 'తప్పని నిరీక్షణ' అంటారు. ప్రాథమిక నిబంధన (ఎఫ్.ఆర్) 9(13) ప్రకారం ఉద్యోగి సెలవు అనం తరం పోస్టింగ్ కోసం నిరీక్షించిన కాలాన్ని డ్యూటీగా పరిగణించి జీతభ త్యాలు ఇవ్వాలి. 'తప్పని నిరీక్షణ' కాలాన్ని డ్యూటీగా ప్రభుత్వం పరిగ ణించడం వలన ప్రభుత్వ ఖజానాపై అధిక భారం పడుతుందని సత్వరమే ఫైళ్లను పరిష్కరించాలని అన్ని శాఖల అధీకృత అధికా రులందరికీ నిర్దిష్టమైన సూచనలు జారీ చేసింది. ఉద్యోగి డ్యూటీలో ఉన్నపుడు ఏ జీత భత్యాలకు అర్హుడో సెలవుల అనంతరం పోస్టింగ్‌లో చేరితే అంతే జీతభత్యాలు ఇవ్వాలి. ప్రతిస్థాయిలో మూడు రోజుల కంటే ఎక్కువ ఫైల్ ఉంచుకున్న వారు బాధ్యులు అవుతారు. 30రోజుల కంటే ఎక్కువ కంపల్సరీ వేట్‌గా పరిగణించాల్సి వస్తే నాన్ గెజిటెడ్ ఉద్యోగులకైతే శాఖాధిపతి మూడు రోజల కంటే ఎక్కువ కాలం ఫైల్‌ను ఉం చుకున్న వారందరినీ గుర్తించి వారికి వారి బాధ్యత ఆధారంగా కంపల్సరీ వేట్‌కు అయ్యే మొత్తమును ఆఅధికారి నుంచి రాబట్టేందుకు ఉత్తర్వులు ఇవ్వాలి. ఆతర్వాతే ఆర్థికశాఖకు నిర్ణీత ఫారంలో ప్రతిపాదనలు పంపాలి. కంపల్సరీ వేట్ గురించి తొలుత జీవో నెం.48, ఆర్థికశాఖ తేదీ 24-03-1981న జారీ చేసింది. 30రోజుల లోపల ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ ఉద్యోగి తన తప్పిదం లేకుండా కొత్త స్టేషన్‌లో చేరకపోతే (పరిపాలన కారణాల వలన) శాఖాధిపతి 30రోజుల వరకు జాయినింగ్ టైంగా ఎఫ్ఆర్ 106(5) పరిగణించే అవకాశం ఉంది. అధికారులు ఈ విషయంలో సరైన చర్యలు తీసుకునేందుకు ఆర్థికశాఖ సర్క్యులర్ మెమో నెం. 56300-ఏ/210/ఎఫ్ఆర్ఐ/2005 తేదీ 16-03-2005 ద్వారా ఆదేశాలు ఇచ్చింది. అధికారులు మూడు రోజుల వ్యవధి కంటే ఎక్కువ ఫైల్‌ను ఉంచుకున్న వారికి వారి నుంచే రికవరీ ఉత్తర్వులు ఇచ్చి ఫైనాన్స్‌కు పంపాలి. ఇందులో ఏ మాత్రం సడలింపునకు తావు లేదని సర్క్యులర్‌లో ఆర్థికశాఖ పేర్కొంది. సెలవులో నుంచి వచ్చిన, ఏ ఇతర కారణాల వలన వచ్చిన ఉద్యోగికి పోస్టింగ్ ఇవ్వకపోతే సంబంధిత ఉద్యోగులు మూడు రోజులకు మించి ఫైల్‌ను పరిష్కరించకుండా దగ్గర ఉంచుకుంటే ఆ రోజులను లెక్కగట్టాలి. సరిపడే జీతభత్యాలను లెక్కకట్టి ఆ మొత్తమును ఆ అధికారి దగ్గర నుంచి నిష్పత్తి ప్రకారంగా రాబట్టుటకు ఉత్తర్వులు ఇవ్వాలి.

ఉద్యోగ పర్వం

నిబంధనలు కార్యరూపం దాల్చడం లేదు

● భోగ శశిధర్, టీఎన్జీవోల జగిత్యాల జిల్లా కోకన్వీనర్



ప్రభుత్వ నిబంధనలు కార్యరూపం దాల్చడం లేదు. ప్రత్యేకంగా శాఖాధిపతుల కార్యాలయాల్లో ఉద్యోగి నుంచి సెలవు దరఖాస్తు ఇష్టపూర్వకంగా గాని, ఒత్తిడి తీసుకువచ్చిగాని సెలవుగా పరిగణిస్తున్నారు. ఈ విషయాల్లో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలకు విన్నవిం చుకుంటే తగిన న్యాయం చేసేలా చర్యలు చేపడుతాం. ఉద్యోగులకు ఏ సెలవులు లేకపోతే జీతభత్యాలు లేని సెలవుగా పరిగణించుకోవచ్చు.

అదరగొట్టే: విండోస్ 10 ఫీచర్లు

● కొత్త వర్షన్‌లో ఎన్నో ఆప్షన్లు ● ఆకట్టుకుంటున్న లేటెస్ట్ ఆపరేటింగ్ సిస్టమ్

కోరుట్ల: 'మైక్రోసాఫ్ట్ విండోస్'.. అప్పట్లో విండోస్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం ఓ పెను సంచలనం.. ప్రపంచంలోనే ఎక్కువ కంప్యూటర్లలో వినియోగిస్తున్న ఆపరేటింగ్ సిస్టమ్ 'మైక్రోసాఫ్ట్ విండోస్'.. ఇప్పటికీ కంప్యూటర్ 'ప్లాట్‌ఫామ్'లో 'మైక్రోసాఫ్ట్ విండోస్'దే పైచేయిగా నిలుస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను ప్రవేశపెడుతు వినియోగదారులను ఆకట్టుకుంటోంది. మైక్రోసాఫ్ట్ 'ఎంఎస్ - డాస్' అపరేటింగ్ సిస్టమ్‌తో మొదలై 'జీయూఐ' (గ్రాఫికల్ యూజర్ ఇంటర్‌ఫేస్) ఆపరేటింగ్ సిస్టమ్‌గా ప్రపంచంలోనే నంబర్‌వన్ ఆపరేటింగ్ సిస్టమ్‌గా ఉంది. ఇటీవల 'మైక్రో సాఫ్ట్' ప్రవేశ పెట్టిన 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్ వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'విండోస్-10'లో కొత్తగా వచ్చిన ఫీచర్లపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం..

'విండోస్-10' పనిచేయాలంటే...

మీ పర్సనల్ కంప్యూటర్ లేదా ల్యాప్‌ట్యాప్, ట్యాబ్లెట్‌లలో 'విండోస్-10'ను వినియోగించాలంటే కొన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలి. విండోస్-10 అప్‌గ్రేడ్ చేసుకునే ముందు మీ సిస్టమ్‌లో అప్పటికే విండోస్-7 లేదా విండోస్-8.1 విననియోగించి ఉండాలి. దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండానే విండోస్-10కు అప్‌గ్రేడ్ అవ్వవచ్చు. విండోస్-10 ఇన్‌స్టాల్ చేసుకునే కంప్యూటర్,ల్యాప్‌టాప్‌లలో మినిమమ్ రిక్వైర్‌మెంట్‌లు కలిగి ఉండాలి. కంప్యూటర్‌లో 1జీహెచ్‌జెడ్ ప్రాసేసర్, కనీసం 1జీబీ ర్యామ్, 16 జీబీ హార్డ్‌డిస్క్ స్పేస్‌ను కలిగి ఉండాల్సి ఉంటుంది. వీటిని పరిగణలోకి తీసుకోకుండా మీరు 'విండోస్-10'ను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రయ త్నిస్తే కుదరదు. దీనికి తోడు ఒక్కోసారి డాటా కూడా తొలగిపోయే ప్రమాదాన్ని కొనితెచ్చుకునే అవకాశముంది. ఇన్ స్టాల్ చేసేముందే ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుంటే 'విండోస్-10' సేవలను ఆనందించవచ్చు.



కొత్త ఫీచర్లు ఇవే...

ఇటీవల విడుదలైన 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్ ఫీచర్లు వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ ఆపరేటింగ్ సిస్టమ్ గురించి ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే సు మారు 1.5 కోట్ల మంది వినియోగదారులను 'విండోస్-10' కలిగి ఉంది. వచ్చే రెండు, మూడేళ్లలో వంద కోట్ల డివైస్‌లలో 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటారని సంస్థ అంచనా వేస్తోంది.

● విండోస్-8లో టచ్‌స్క్రీన్‌లో కూడా ఉపయోగించ గలిగిన కొన్ని ఫుల్‌స్క్రీన్ అప్లికేషన్లను మైక్రోసాఫ్ట్ ప్రవేశ పెట్టింది. కానీ 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్‌లో వీటిని ఐచ్ఛికంగా మార్చారు. 'విండోస్-10'ను డెస్క్‌టాప్, ట్యాబ్‌లెట్, స్మార్ట్‌ఫోన్‌లో కూడా ఎలాంటి మార్పు లేకుండా వినియోగించుకునే అవకాశం కల్పిస్తుండడంతో వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు.

● విండోస్-10లో పాతతరం విండోస్‌లోని స్టార్టప్ మెనూను తిరిగి ప్రవేశపెట్టారు. విండోస్-8లో ఫుల్ స్క్రీన్ స్టార్ట్‌మెనూ ప్రవేశపెట్టారు. చాలా మంది ఈ మెనూను ఇష్టపడడం లేదని తేలడంతో విండోస్-10లో కొత్తగా స్టార్టప్ మెనూను ప్రవేశ పెట్టారు. ఇప్పుడు కావాలనుకున్న వారు 'ఫుల్‌స్క్రీన్' మెనూను కూడా వినియోగించుకోవచ్చు.

● విండోస్-10లో 'కార్టానా' అనే కొత్త అప్లికేషన్‌ను అభి వృద్ధి చేశారు. దీని ప్రత్యేకత గొంతు శబ్దం గుర్తిం చడం. 'విండోస్-10' సిస్టమ్ ఎదుట కూర్చొని మనం ఇచ్చే ఆజ్ఞలను వింటుంది. మన అవసరాలను బట్టి ఎప్పటికప్పుడు స్పందిస్తుంది. ఏదైనామెయిల్‌ను పంపించడానికి 'కార్టానా'ప్రత్యేకంగా ఉపయోగపడనుంది. మనం ఆజ్ఞాపించడమే ఆలస్యంగా 'బార్'లోని ఇంటర్నెట్‌లో ఆ వాణిజ్య సంస్థ కు సంబంధించిన వివరాలను వెంటనే ఆటోమెటిక్‌గా సేకరిస్తుం ది. దీని ద్వారా ఒకే ఒక క్లిక్ ద్వారా ఎక్కడికైనా సులభంగా మెయిల్ పంపించుకోవచ్చు.

● విండోస్ స్టోర్‌లోని యూనివర్సల్ యాప్స్‌ను ఒక్కసారి డౌన్‌లోడ్ చేసుకుంటే... విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేసే డివైస్‌లన్నింటిలో ఇంటిగ్రేట్ అవుతాయి. ఇది వరకు విండోస్ డెస్క్ టాప్‌లకు మాత్రమే ఓపెన్‌గా ఉండేది. తరువాత ట్యా బ్స్‌కు, ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ మొబైల్‌కు ఓఎస్ అయింది. ఇలా మూడింటిలోనూ ఏ డివైస్‌కు తగినట్లుగా ఆ డిస్‌ప్లేను 'విండోస్-10'లోనే చూడ గల ము. మరే ఇతర ఆపరేటింగ్ సిస్టమ్‌లో ఇలాంటి ఫీచర్ లేదు.

● సాధారణంగా గూగూల్ క్రోమ్, ఫైర్‌ఫాక్స్‌లతో పాటు విండోస్‌లో డిఫాల్ట్‌గా వచ్చే 'ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్' ఉంటుంది. 'విండోస్-10'లో ఇందుకు భిన్నంగా 'మైక్రోసాఫ్ట్ ఎడ్జ్' అనే కొత్త బ్రౌజర్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో అత్యాధునిక బ్రౌజర్లలో ఉన్న ఆప్షన్లు అన్నీ ఉంటాయి.



విండోస్-10 ఆప్షన్లు




విండోస్-10 లోగో

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం 4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.



9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

పాతపెన్షన్‌తోనే ఉద్యోగులకు భద్రత

● రాపర్తి నర్సయ్య, టీఎస్‌సీపీఎస్ఈఊ జిల్లా ఉపాధ్యక్షుడు

రాయికల్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంతో ఉద్యోగులకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. రాష్ట్రంలో చాలా మంది సీపీఎస్ ఉద్యోగులు మరణించారు. పదవీ విరమణ పొందారు. గ్రాడ్యూటీ లేకపోవడం వల్ల సహాయం అందడం లేదు. పదవీ విరమణ పొందిన తర్వాత సీపీఎస్ ఉద్యోగులకు ప్రయోజనాలు తక్కువే. ఒకే కార్యాలయం, పాఠశాలల్లో పనిచేసే ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాతపెన్షన్ వర్తింపజేయాలి. పాతపెన్షన్‌తోనే ఉద్యోగులకు వారి కుటుంబాలకు భద్రత, ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీఎం పాతపెన్షన్ పునరుద్ధరిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. పాతపెన్షన్ కోరుతూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన దీక్షలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొనాలి.



ఉద్యోగి వాయిస్

కేజీబీవీ సిబ్బంది మహాధర్నా


ధర్నా చేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది కలెక్టరేట్ వద్దకు తరలివచ్చి ఆందోళనలు నిర్వహించారు. కెజీబీవీ దర్నాకు అఖిలపక్ష పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు రవీందర్, సీపీఎం జిల్లా కార్యదర్శి పంతం రవి, సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, బీఎస్పీ రాష్ట్ర నాయకుడు అంకని భాను, టీజేఏసీ జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, బీడి కార్మిక సంఘం నాయకురాలు గొట్టె రుక్మిణి, జెవీవీ గౌరవ అధ్యక్షుడు శాంతిప్రకాష్ శుక్లా, డీటీఎఫ్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, బీటీఏ అధ్యక్షుడు గంగారాజు,ఎస్టీయూ ప్రతినిధి నారాయణ, పీటీఏ ప్రతినిధి విజయ్‌కుమార్, ఎంఎస్‌టీఎఫ్ ప్రతినిధి శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ యూనియన్ ప్రతినిధి పిట్టల దేవరాజు, ప్రేమ్ సాగర్‌లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్, మహిళా కన్వీనర్ జి అనిత, జక్కని నవీన్, మధుసూధన్, పరకాల రవీందర్, మహేందర్‌రావు, జంగిటి రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, నిరసనలు

సిరిసిల్ల రూరల్ : సమస్యలను పరిష్కరించడంతో పాటు న్యాయం చేయాలంటూ ప్రజలు కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, నిరసనలు చేపట్టి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రాలను అందజేశారు. సోమవారం సిరిసిల్ల మండలంలోని మండెపల్లి, సారంపల్లి, ఇందిరమ్మ కాలనీలోని ఇందిరమ్మ గృహాలకు బిల్లులు చెల్లించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టగా ముస్తాబాద్ మండలం చీకోడూ గ్రామంలో రేషన్ డీలరుపై చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్ల మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు నిరసనలు తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆసౌకర్యాల మధ్య ఉన్న గురుకుల పాఠశాలను సిరిసిల్లకు తరలించాలంటూ గ్రామస్థులు నిరసనలు వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం...

సిరిసిల్ల నియోజకవర్గంలో తంగళ్ళపల్లి మండలం మండెపల్లి, సారంపల్లి శివారుల నుంచి ఇందిరమ్మ కాలనీలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించాలంటూ కలెక్టరేట్ ఎదుట లబ్ధిదారులు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి జేసీ యాస్మీన్ భాషాకు వినతిపత్రాన్ని అందించారు. ఈ ధర్నాకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టి ఇండ్లులేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇండ్ల నిర్మాణానికి రూ. 70వేల చొప్పున అందిస్తామని ప్రకటించడంతో లబ్ధిదారులు అప్పులు చేసి ఇండ్లను నిర్మించుకున్నారని అన్నారు. ఇప్పటివరకు ఇందిరమ్మ పథకం కింద నిర్మించుకున్న ఇండ్లకు బిల్లులు రాలేదని, అధికారుల చుట్టూ ఇప్పటివరకు 555 మంది నిరుపేదలు తిరుగుతున్నారని వీరికి బిల్లులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సామల మల్లేషం, బూర శ్రీనివాస్, మంత్రి చంద్రన్న, పోలు కోమురయ్య, ఎలుగేటి రాజశేఖర్, పులి గోపాల్; అజ్జ వేణులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు


కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన

రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని...

ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అక్రమాలకు పాల్పడుతున్న రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కలెక్టరేట్ ఎదుట నిరసనలు తెలిపారు. గ్రామంలో పనిచేస్తున్న రేషన్ డీలర్ ఇటీవల అక్రమంగా కిరోసిన్‌ను తరలించి అమ్ముకుంటుండగా పట్టుకున్నామని తెలిపారు. దీనిపై గ్రామంలో తహసీల్దార్ విచారణ చేపట్టి కేసు నమోదు చేయకుండా వదిలివేశారని అదే కిరోసిన్‌ను తరలిస్తున్న ఆటోను పోలీసులు సీజ్ చేసి తరలించిన వ్యక్తులను రిమాండ్ చేశారని అన్నారు. రేషన్ డీలర్‌పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు. మంత్రి కేటీఆర్ దత్తాత గ్రామంలో రోడ్లు అభివృద్ధి చెందడం లేదన్నారు. గ్రామం నుండి రేగులకుంట మల్లికార్జున స్వామి దేవస్థానానికి వేళ్లే రోడ్డు బీటీ రోడ్డుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోమ్మెన అంజనేయులు, ఉపసర్పంచ్ చర్లపల్లి సుధాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు గున్నాల రమేష్‌గౌడ్, పల్లె కనకయ్య, ఎల్లవ్వ, పడిగే ముత్తవ్వ, కె శ్రీకాంత్, బోమ్మెన ఎల్లం, రాజిరెడ్డి, కరెడ్ల మల్లారెడ్డి, రాజేశ్వరి, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలను తరలించాలని...

ఇల్లంతకుంట మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సిరిసిల్లకు తరలించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇల్లంతకుంట మండలానికి మంజూరైన బాలికల గురుకుల పాఠశాలను అద్దె భవనంలో అసౌకర్యాల మధ్య కొనసాగిస్తున్నారని దీని వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ పాఠశాలను సిరిసిల్లలో అద్దె భవనంలో ఏర్పాటు చేయాలని కరీంనగర్‌లోని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఈ పాఠశాలను సిరిసిల్లకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ లావణ్య, డి సౌమ్య, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

దుబాయిలో నూకలమర్రి వాసి మృతి


దేవయ్య(ఫైల్)

వేములవాడ టౌన్ : అనారోగ్యంతో ఓ వ్యక్తి దుబాయిలో మృతి చెందిన సంఘటన వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది, గ్రామస్థులు తెలిపిన వివిరాల ప్రకారం నూకలమర్రి గ్రామానికి చెందిన గోలి పెద్ద దేవయ్య (55) అనే వ్యక్తి గత 15 సంవత్సరాలుగా ఉపాధి కోసం దుబాయి వెళ్తున్నాడు. మూడు సంవత్సరాల క్రితం స్వగ్రామానికి వచ్చి తిరిగి దుబాయి వెళ్లిన దేవయ్య గత కొన్ని రోజులుగా జ్వరంలో బాదపడుతున్నాడని, ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య అమృత, ఓ కుమారుడు, కూతురు ఉన్నట్లు తెలిపారు. దేవయ్య మృతదేహాన్ని త్వరగా స్వగ్రామానికి తెప్పించాలని సర్పంచ్ పిట్టల వెంకటేశ్‌కుమార్, వైస్ ఎంపీపీ తిరుపతి, సోమినేని బాలులు కోరారు.

దళితుల భూములు దళితులకే ఇవ్వాలి

● ఎల్లారెడ్డిపేటలో అఖిలపక్షం రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న అఖిలపక్షం నాయకులు

ఎల్లారెడ్డిపేట : దళితులకు చెందిన భూములను వారికే ఇచ్చి ఇళ్లులేని నిరుపేదలందరికి అంక్షలు లేకుండా డబుల్ బెడ్‌రూంలను అందించాలని అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ శివారులోని పాలకేంద్రం వద్ద సర్వే నెంబర్ 126/ 2లో ఉన్న మూడు ఎకరాల భూములను 1962లో దళితులకు అందించారు. ఆ భూములను దళితులకు అందించి మిగితా 12 ఎకరాల ప్రభుత్వ భూముల్లో నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలు నిర్మించి ఇవ్వాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అఖిలపక్షం నాయకులు తహసీల్దార్ కార్యాలయానికి తరలివెళ్లి తహసీల్దార్ మధుసుధన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్, దళిత సంఘాల నాయకులు రాగుల రాములు, జక్కుల యాదగిరి, అఖిలపక్షం కమిటీ కన్వీనర్ బండారి బాల్‌రెడ్డి, దోమ్మాటి నర్సయ్య, చాకలి రమేష్, కానపురం లక్ష్మణ్, ఆకుల రాములు, పందిల్ల నారాయణ, అందె చంద్రయ్య, మాన్వాడ ప్రశాంత్, గద్దరాశీ భాగవంతం, జంగం మధు, ఎస్కే సాహెబ్, గౌస్‌లు పాల్గొన్నారు.

రజకుల ధర్నా...

● సిరిసిల్లలో పాదయాత్ర
● జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రమిచ్చిన నాయకులు


జేసీకి వినతిపత్రం అందిస్తున్న శ్రీలక్ష్మి, తదితరులు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, తెలంగాణ ప్రభుత్వం వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపించాలని రజకులు ధర్నా నిర్వహించారు. చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో చారిత్రక చాకలి మహా పాదయాత్ర సోమవారం సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకుంది. కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో చాకలి కులస్థులు 30 లక్షల మంది ఉన్నారని బీసీ ఎలో ఉండడంతో విద్యా, ఉద్యోగం, ఉపాధి అవకాశాలకు దూరమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల వెంకటేశం, సిరిసిల్ల అధ్యక్షుడు కాసర్ల బాలయ్య, కార్యదర్శి కాసర్ల మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు మైలారం తిరుపతి, యువజన అధ్యక్షుడు దండు శ్రీనివాస్ కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రాజు, శంకర్, పర్శరాములు పాల్గొన్నారు.

'ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలి'

గంభీరావుపేట : మండలంలోని ముస్తాఫానగర్‌లో 4 నెలలుగా ఉపాధి కూలీలకు కూలీ డబ్బులు అందడం లేదని అధికారులు స్పందించి కూలీ డబ్బులు ఇవ్వాలని జిల్లా మాల మహానాడు కార్యదర్శి బండ రమేష్ కోరారు. దసరా పండగ సమీపిస్తున్నందున అధికారులు కూలీల పరిస్థితిని అర్థం చేసుకుని కూలీ డబ్బులు తొందరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధి కూలీ పనుల మీదనే బతికే వాళ్లు చాలా మంది ఉన్నారని, నిత్యావసర వస్తువులు తెచ్చుకోటానికి ఇబ్బందులు ఏర్పడుతున్నందున వెంటనే కూలీలకు డబ్బులు చెల్లించాలని బండ రమేష్ కోరారు.

'మొక్కల సంరక్షణ అందరి బాధ్యత'

ముస్తాబాద్ : మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యత అని ముస్తాబాద్ మండల జడ్పీటీసీ సభ్యుడు జనగామ శరత్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడియం ప్రాంతం నుంచి రూ.50 వేల విలువ చేసే పలు రకాల పూలమొక్కలను జడ్పీటీసీ శరత్‌రావు సొంతంగా తెప్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు, సర్పంచ్‌లు నల్ల నర్సయ్య, గాడిచర్ల దేవయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము బాలయ్య, జెల్ల రాజు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు

ఇల్లంతకుంట: ప్రజావాణి కార్యక్రమానికి 12దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంధ్యారాణి, వ్యవసాయాధికారి ఉమాపతి, ఏపీవో సబిత, ఏపీఎం వాణిశ్రీ, సాక్షరభారత్ కోఆర్డినేటర్ దేవేందర్‌లతో పాటు కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

తంగళ్లపల్లిలో...

తంగళ్లపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆరు దరఖాస్తులు రాగా అందులో ఐదు దరఖాస్తులు పింఛన్ కోసం ఒక దరఖాస్తు భూసమస్య పరిష్కారం కోసం వచ్చాయి.ఈ కార్యక్రమంలో ఏంఈఈ రాంచందర్‌రావు, సెస్ ఏఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'వీధి దీపాలను బాగుచేయాలి'

ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్ గ్రామంలో వీధి దీపాలను బాగుచేయాలని బీజేపీ నాయకుడు మ్యాకల మల్లేశం కోరారు. గ్రామంలో వీధిదీపాలు చెడిపోయినా పట్టించుకోవడం లేదన్నారు. రాత్రివేళలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున అధికారులు స్పందించాలని కోరారు.

చెక్కుల పంపిణీ

● సీఎంఆర్ఎఫ్...

ముస్తాబాద్: మండలంలోని మద్దికుంట బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ కళాఅనిల్, ఎంపీటీసీ జింక మంజుల తిరుపతిలు సోమవారం అందించారు. గ్రామానికి చెందిన కొల్లమద్ది బాబుకు రూ. 12,500 చెక్కును అందించారు.

● తంగళ్లపల్లిలో...

తంగళ్లపల్లి: సిరిసిల్లలో కేటీఆర్ నివాసంలో టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మండలంలోని ఆరుగురికి రూ. 1,26,500ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి శ్రీనాథ్‌రావు, అంకరావు రవీందర్, మంత్రి శ్రీవర్ధన్, చేప్యాల ఆంజనేయులు, పొన్నం చందు గౌడ్, జవహర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

● కల్యాణ లక్ష్మి...

వీర్నపల్లి : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం తహసీల్దార్ రవీంద్రాచారి అందించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 20 మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ షమీ, వీఆర్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● గంభీరావుపేటలో...

గంభీరావుపేట మండలంలోని సముద్రలింగాపూర్‌లో కల్యాణలక్ష్మి చెక్కులను స్థానిక సర్పంచ్ బానోత్ సరస్వతిగోపి పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెండు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు మల్లవరం పద్మ, ఎర్ర కావేరి, ప్రసాద్, కార్యదర్శి రాజకృష్ణ, వీఆర్వో శంకరయ్య, నాయకులు రమేష్ తదితరులు ఉన్నారు.

పశువులపాక నిర్మాణానికి భూమిపూజ

వీర్నపల్లి: మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన పశువుల పాక నిర్మాణానికి సోమవారం సర్పంచ్ మాడుగుల సంజీవలక్ష్మి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోడ లక్ష్మి, ఈజీఎస్ టీఏలక్ష్మన్, ఈసీ క్రిష్టారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్ సీఐగా అనిల్‌కుమార్

సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల రూరల్ సీఐగా వి అనిల్‌కుమార్ సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. రూరల్ సీఐగా పనిచేసిన శ్రీధర్ ఇంటలిజెన్స్‌కి బదిలీపై వెళ్లగా ఇంటలిజెన్స్‌లో పనిచేస్తున్న అనిల్‌కుమార్ సిరిసిల్లకు బదిలీపై వచ్చారు.

ప్రజావాణిలో విన్నపాలు

- కిటకిటలాడిన కలెక్టరేట్
- ఫిర్యాదులు స్వీకరించిన జేసీ, డీఆర్వో, డీఆర్‌డీవో, ఆర్డీవో

సిరిసిల్ల రూరల్ : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూల నుంచి ప్రజలు తరలిరావడంతో కలెక్టరేట్ కిటకిటలాడిపోయింది. వర్షం కురుస్తున్న దృష్ట్యా ప్రజావాణి ఫిర్యాదుల పరిశీలన, ఆన్‌లైన్ నమోదు కేంద్రాలను కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి కేంద్రంలో జాయింట్ కలెక్టర్ షేక్‌యాస్మిన్‌బాషా, డీఆర్వో శ్యామ్‌ప్రసాద్‌లాల్, డీఆర్‌డీవో రవీందర్, ఆర్డీవో పాండురంగలు ప్రజల నుంచి దరఖాస్తులు, వినతిపత్రాలను స్వీకరించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారులను జేసీ ఆదేశించారు.

గ్యాస్ ఏజెన్సీలో అక్రమాలు...

సిరిసిల్ల పట్టణంలోని ఓ గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ చేనేత పవర్‌లూం కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుసుమ విష్ణుప్రసాద్, తడుక శ్రీనివాస్, పోశెట్టి, వేముల శ్రీనివాస్‌లు కోరారు. గ్యాస్ ఏజెన్సీలో కనెక్షన్‌లు పొందిన వినియోగదారులు ఇంటి అడ్రస్‌లో మార్పులు చేయాలని వెళితే రూ. 100 చొప్పున వసూలుచేస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



జేసీకి విన్నవిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

రోడ్లను మరమ్మతులు చేయండి...

సిరిసిల్ల పట్టణంలోని 20 వ వార్డు గణేష్‌నగర్‌లో వర్షాలకు రోడ్లన్నీ బురదమయంగా ఉన్నాయని, వార్డు కౌన్సిలర్‌కు విన్నవించినా పట్టించుకోవడం లేదని అధికారులు స్పందించి బురదమయంగా మారిన రోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చాలని సుశీల, సుజాత, అరుణ, లక్ష్మీ, సుష్మలతలు జేసీకి విన్నవించారు.

భూమికి భూమి..

సిరిసిల్ల మండలం సర్దాపూర్ గ్రామంలో ప్రభుత్వం అందించిన భూములను ప్రభుత్వ గోదాంల నిర్మాణాల కోసం తీసుకున్నారని వారికి మరోచోట భూములను అందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి కోరారు. సర్దాపూర్ గ్రామానికి చెందిన దర్శనం నర్సవ్వ, దర్శనం దేవేంద్రలకు నాలుగెకరాల ప్రభుత్వ భూములను గతంలో అధికారులు ఇచ్చారని అన్నారు. 2014 సంవత్సరంలో అధికారులు బలవంతంగా మూడెకరాల భూమిని స్వాధీనం చేసుకొని అడ్డుకోబోయిన ఆ కుటుంబాలను పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి గోదాములు నిర్మించారని తెలిపారు. గోదాంల పక్కనే సర్వే నెంబర్ 61లో భూమి ఇస్తామని ఎంపీపీ, సర్పంచ్‌ల సమక్షంలో జరిగిన గ్రామసభలో తీర్మానం చేశారని పేర్కొన్నారు. ఇప్పటివరకు భూములు ఇవ్వలేదని వారికి భూములను అందించాలని బాధితులతో కలిసి జేసీకి వినతిపత్రాన్ని మహేందర్‌రెడ్డి అందజేశారు.

మీసేవ బదిలీకి అనుమతించండి...

- చెరుకూరి రవిచంద్ర, గూడెం



ముస్తాబాద్ మండలం గూడెం మా ఊరు. నేను వికలాంగుడిని. నేను గూడెంలోనే మీ సేవ సెంటర్‌ను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. సర్టిఫికెట్లపై వీఆర్వో, ఎంఆర్‌ఐలు సంతకాలు పెట్టించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మీ సేవ సెంటర్‌ను ముస్తాబాద్‌కు బదిలీ చేసేందుకు అనుమతులు ఇప్పించండి.

'పేదలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం...'



చెక్కులను అందిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు

ముస్తాబాద్: పేదలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం ఉందని ముస్తాబాద్ మండల పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. ముస్తాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంట్లో పెద్దకొడుకులా, చెల్లెలుకు అన్నయ్యలా, పేదల పెన్నిధిగా కేసీఆర్ నిలుస్తున్నారన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ద్వారా మంజూరైన 60 మంది లబ్దిదారులకు రూ. 51 వేల చొప్పున చెక్కులను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్, జడ్పీటీసీ సభ్యుడు జనగామ శరత్‌రావు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు, ఏఎంసీ ఛైర్మన్ బత్తుల అంజయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము బాలయ్య, సర్పంచ్ నల్ల నర్సయ్య, గాడిచర్ల దేవయ్య, నాయకులు సందుపట్ల అంజిరెడ్డి, వెల్మల నరసింహారెడ్డి, ఏనుగు వేణు, జెల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు తీరని అన్యాయం'

ముస్తాబాద్ : సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలంలో సోమవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానంపై నల్ల రిబ్బన్‌లతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేసి వారందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని 398 నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలని అన్నారు. భాషా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, విద్యావ్యవస్థను పటిష్ఠం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు మల్లికార్జున్, బాలకిషన్, రామేశ్వర్‌రెడ్డి,శివశంకర్, రుద్రదేవ్, రవీ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న పీఆర్‌టీయూ నాయకులు

'విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

సిరిసిల్ల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ. వెయ్యి కోట్లతో సంక్షేమ నిధిని సమకూర్చాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తిప్పవరం రవీందర్, ప్రధాన కార్యదర్శి చందనం రఘుపతిలు కోరారు. సిరిసిల్ల మండలం పెద్దూరులో సోమవారం జరిగిన తెలంగాణ విశ్వబ్రాహ్మణ సమాఖ్య జిల్లా సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 4సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. సెప్టెంబర్ 4న జిల్లా విశ్వబ్రాహ్మణుల సమస్యల సాధన, జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాల కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అందరూ హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో స్తంభంపెల్లి రామచంద్రం, బురుగుపల్లి శ్రీనివాస్, తుమ్మనపల్లి రమేష్, బుధారపు జలంధర్, చెన్నోజు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం స్టడీ టూర్

ముస్తాబాద్: ముస్తాబాద్ మార్కెట్ కమిటీ పాలక వర్గం ఏఎంసీ ఛైర్మన్ బత్తుల అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం స్టడీటూర్‌కు బయలుదేరారు. వచ్చే నెల 3వతేదీ వరకు ఢిల్లీ, హరియానా, పంజాబ్‌లోని మార్కెట్ కమిటీలను అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు వారు తెలిపారు. అక్కడి వ్యవసాయ పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఇక్కడి రైతాంగానికి వివరించనున్నట్లు తెలిపారు. స్టడీ టూర్‌కు వైస్ ఛైర్మన్ కనమేని శ్రీనివాస్‌రెడ్డి, నక్కదాసరి రవి, లక్ష్మణ్, అంజి, సుమతి, లక్ష్మణ్‌గుప్తా, నర్సింలు, నిషాంత్‌రావు తదితరులు తరలివెళ్లారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న తుర్కాష్‌పల్లి వాసులు

గంభీరావుపేట : మండలంలోని సముద్రలింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని హామ్లేట్ గ్రామమైన తుర్కాష్‌పల్లి గ్రామస్తులు సోమవారం ఆందోళన చేపట్టారు. డబుల్ బెడ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ దాదాపు 40 ఏళ్లుగా గుడిసెల్లో నివాసం ఉంటూ బండ రాళ్లు కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని టీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చి మూడేళ్లు దాటినా తమకు న్యాయం జరగలేదన్నారు. ఈ ఆందోళనలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు లచ్చయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి లక్ష్మన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాపుమియాతో పాటు తుర్కాష్‌పల్లి వాసులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకోసం డిజిటల్ పాఠం

వేములవాడ : డిజిటల్ తరగతుల బోధనలో భాగంగా వేములవాడకు చెందిన ఉపాధ్యాయుడు పులి రాజుగౌడ్ రూపొందించిన 'లవణాలు' అంశం మన టీవీలో మంగళవారం ఉదయం ప్రసారం కానుంది. పదవ తరగతి విద్యార్థుల కోసం 'ఆమ్లాలు, క్షారాలు మరియు లవణాలు' అనే పాఠ్యాంశంలోని 'లవణాలు' అనే విషయంపై డిజిటల్ పాఠానికి రూపకల్పన చేశారు.

పులి రాజుగౌడ్ సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు.

'స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి'

వేములవాడ టౌన్ : వేములవాడ మండలం అనుపురం ప్రభుత్వ పాఠశాలలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఎంఈవో సురేష్‌కు గ్రామస్థులు ఫిర్యాదు చేసారు. ఎంపీపీఎస్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న పిల్లల వద్ద నుంచి రూ. 9 వేలు, 3, 2వ తరగతి విద్యార్థులకు రూ. 7 వేలు ఫీజులు కట్టాలని ఉపాధ్యాయులు విద్యార్థులను వేధిస్తున్నారని వారిపై వెంటన్నే చర్యలు తీసుకోవాలని వార్డు మెంబర్ మధు కోరారు.

దశల వారీగా అభివృద్ధి పనులు

చందుర్తి : అభివృద్ధి పనులను దశల వారీగా చేపడతామని ఎంపీపీ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్ అన్నారు. మూడపల్లి గ్రామంలో 13 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులచే నిర్మించే గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచు గోలి శంకర్, ఉపసర్పంచు రవీందర్‌రెడ్డి, కార్యదర్శి నారాయణ, మాజీ సర్పంచులు బాపురావు, ఏసుదాసు, నాయకులు అంజిబాబు, శ్రావణ్, వెంకటి, శ్రీనివాస్, నారాయణ, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఐకేపీ సిబ్బందిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

బోయినపల్లి : మండలంలోని దుంద్రపల్లి గ్రామంలోఐకేపీ సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారంటూ గ్రామ స్వశక్తి మహిళలు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రుణాల మంజూరులో లక్ష రూపాయల రుణానికి 5 వేల నుంచి 3 వేల రూపాయలను వసూలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా తిరిగి రుణం చెల్లించే సమయంలో కూడా అధికంగా డబ్బులను వసూలు చేస్తున్నారన్నారు. విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో సంఘం మహిళలు శ్యామల, లావణ్య, లక్ష్మీ, రమాదేవి, మల్లేశ్వరీ, అనంత, అనసూర్య, జ్యోతి, ఉన్నారు.

చిన్నారుల వ్యాధుల నివారణకే వ్యాక్సిన్‌లు

కోనరావుపేట : చిన్నారులలో వ్యాధుల నివారణకే మిజీల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌లు వేస్తున్నామని మండల వైద్యాధికారి రవికుమార్ అన్నారు. మండలంలోని సుద్దాల, పల్లిమక్త, కొలనూరు, ధర్మారం, నిజాంబాద్, వట్టిమల్ల, మర్రిమడ్ల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌లను సోమవారం వేశారు. సర్పంచులు, ఎంపీటిసిలు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

'వృద్ధులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేయాలి'

రుద్రంగి : వృద్దులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేయాలని చార్వాక వృద్దుల సంఘం మండలాధ్యక్షులు రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని చార్వాక వృద్దుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు లింగారెడ్డి, గంగారాం, రాజిరెడ్డి, గంగారెడ్డి, లక్ష్మవ్వ, రామవ్వ పాల్గొన్నారు.

'మాజీ సర్పంచులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి'

చందుర్తి : మాజీ సర్పంచులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యాన్ని వర్తింపజేయాలని తెలంగాణ మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు దేవయ్య అన్నారు. మండల కేంద్రంలో మాజీ సర్పంచులు సోమవారం తమ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మట్లాడుతూ భూములు లేని మాజీ సర్పంచులకు మూడెకరాల భూమి, ఉచితంగా బస్‌పాస్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఏరెడ్డి మల్లారెడ్డి, నాయకులు మల్లేశంగౌడ్, మండలాధ్యక్షుడు మల్లేశం, రాములు, గంగారెడ్డి, లింగయ్య, రాంరెడ్డి, నాంపెల్లి, అశోక్‌రావు, బాపురావు, మల్లేశం, రాజయ్య, సత్తిరెడ్డి, రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

వేములవాడ టౌన్ : వినాయక మంటపాలల్లో సోమవారం ఉదయం నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకెపెల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద యాదవ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మార వేని మల్లేశం, బండారి శ్రీనివాస్, నితీష, మారవేణి మహేష్ పాల్గొన్నారు.

కోనరావుపేటలో..

మంగళపల్లిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేస్ మండపం వద్ద సోమవారం సామూహిక కుంకుమ అర్చనలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడిగా శంకర్



చందుర్తి: మండల టీపీటీఎఫ్ అధ్యక్షుడిగా తిపిరిశెట్టి శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ సోమవారం తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్‌గా యాదగిరి, ఉపాధ్యక్షులుగా శరత్‌కుమార్, భాగ్యలక్ష్మీ, శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులుగా మల్లేశం, పద్మ, కవిత,సంపత్‌కుమార్, స్వప్నలను, అడిట్ కన్వీనర్‌గా రమేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

పాడిపరిశ్రమపై దృష్టి సారించాలి

● 5 లక్షల లీటర్ల పాల డైరీ విస్తరణకు కృషి ● పౌడర్, ఐస్‌క్రీం తయారీకి ప్రణాళిక సిద్దం ● రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌రావు

వేములవాడ టౌన్ : తెలంగాణలో కరీంనగర్ పాల డైరీ నెంబర్‌వన్‌లో ఉందని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్త ఛైర్మెన్ రాజేశ్వరారావు అన్నారు. వేములవాడ మండలం అగ్రహారం పాలడైరీలో సోమవారం ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 326 మంది ఖాతాదారుల పిల్లలకు కల్యాణమస్తు కింది పుస్తేమట్టెలు అందజేశామన్నారు. దహన సంస్కారాలకు గాను 48 మందికి రూ. 3 వేల చొప్పున అందజేశామన్నారు. మొత్తం జిల్లాలో 3,008 మంది విద్యార్థులకు గాను 24.04 లక్షలు అందజేశారు. రాష్ట్రంలో కరీంనగర్ డైరీ మీద పాడి రైతులకు ఎంతో నమ్మకం కలిగిందన్నారు. పాడిరైతుల నమ్మకం నిలబెట్టుకుంటామని అన్నారు. ప్రజలు కరీంనగర్ డైరీ పాలను మాత్రమే వాడుతున్నారన్నారు.

పాల డైరీని విస్తరించే పనిలో ఉన్నామని కరీంనగర్‌లోని పద్మ నగర్‌లో కేవలం 2 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి మాత్ర మే ఉందని పాల ఉత్పత్తి పెరగడంతో 5 లక్షల పాల శీతలీకరణ కేంద్రాన్ని జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. వేములవాడ మం డలం నాంపెల్లి, మర్రిపెల్లి, సర్ధాపూర్, నర్మాల గ్రా మాల్లో స్థల పరిశీలన చేశామన్నారు. పాల శీతలీ కరణ స్థలం కోసం ప్రభుత్వంకు నివేదిక పంపామని త్వరలోనే పాల కేంద్రం ఏర్పాటు ఎక్కడ చేస్తామో చెబుతామన్నారు. కోనరావుపేట, సిరిసిల్ల, వేములవాడ, తంగళ్ళపల్లి, బోయినపల్లి గ్రామాల్లోని పాడి



చెక్కులను అందజేస్తున్న రాజేశ్వర్‌రావు

రైతులు పాడి సంపదను పెంచుకోవాలని సూచించారు. ప్రతి పాడి రైతు పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఇన్సూరెన్స్‌ను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో డైరెక్టర్ ఎం ప్రభాకర్, అసిస్టెంట్ మేనేజర్ రవీందర్, సూపర్‌వైజర్లు ఎల్లయ్య, అనంతరెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, దేవరాజు పాల్గొన్నారు.

● చందుర్తిలో..

ప్రతీ ఒక్క రైతు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై దృష్టిసారించాలని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ఛైర్మన్ చెల్మెడ రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని మిల్క్ బల్క్ కేంద్రంలో పాడి రైతు కుటుంబాల విద్యార్థులకు సోమవారం స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ పరిధిలోని 3 వేల 8 వందల మంది విద్యార్థులకు 24 లక్షల 6 వేల 4 వందల రూపాయలను అందజేమన్నారు. 81 మంది పాడిరైతులు సహజ మరణం పొందగా 50 వేల చొప్పున 40 లక్ష 50 వేలు, ముగ్గురికి ప్రమాద బీమా కింద లక్ష చొప్పున అందించామన్నారు. 13 మంది వృద్దులు సహజ మరణం పొందగా 3 వేల చొప్పున దహన సంస్కారాల కింద డబ్బులు అందించామన్నారు. 103 మంది పాడి కుటుంబాలకు చెందిన వారి కూతుళ్లకు వివాహాలు జరిపించగా పుస్తెమట్టెలను అందించామన్నారు. చందుర్తి బల్క్‌మిల్క్ సెంటర్ పరిధిలోని 88 మంది విద్యార్థులకు 8 వందల చొప్పున స్కాలర్‌షిప్‌లను అందించామన్నారు. పాడిగేదెలకు ప్రత్యేకంగా ఇన్సూరెన్స్ పథకాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మిర్యాల ప్రభాకర్ రావు, అగ్రహారం మేనేజర్ సత్యంరావు, అసిస్టెంట్ మేనేజర్ రవీందర్, చందుర్తి ఇంచార్జ్ రాంప్రసాద్, సూపర్‌వైజర్‌లు రాజిరెడ్డి, దేవరాజు, సత్యనారాయణ, రాములు, పాడిరైతులు పాల్గొన్నారు.



చందుర్తిలో చెక్కులను ఇస్తున్న రాజేశ్వర్‌రావు

సీపీఎస్ రద్దు లక్ష్యంతోనే ముందుకు సాగుతాం

- జిల్లా అధ్యక్షుడు హరిక్రిష్ణరెడ్డి

వేములవాడ టౌన్ : సీపీఎస్ రద్దు లక్ష్యంతోనే ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నామని సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు హరిక్రిష్ణరెడ్డి అన్నారు. వేములవాడ మండలం నూకలమర్రి, రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్ బోడుప్పల్‌లో నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, రవీందర్, తిరుపతి నాయక్, వెంకటేశ్వర్లు, మధుకర్, దేవరాజు, రమణ, అజయ్ కుమార్, ఐలయ్య, భూమేష్, అనిత, హేమలత, శ్రీలత, నీరజ తదితరులు ఉన్నారు.

చందుర్తిలో..

సెప్టెంబర్ 1ని చీకటి దినంగా పరిగణించాలని జేఏసీ నాయకులు విక్కుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1ని చీకటిదినంగా పరిగణిస్తూ వాల్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు మేడికల అంజయ్య, పర్శరాములు, తిరుపతి, గుమ్మడి ప్రకాశ్, శంకరయ్య, రామస్వామి, సంజీవ్, పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

రుద్రంగిలో..

సీపీఎస్‌ను రద్దు చేయాలని సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెడుతున్నట్లు టీసీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడు సాకీర్ మహ్మద్ తెలిపారు. సెలవు పత్రాన్ని ఎంఈవో సత్యనారాయణకు ఉపాధ్యాయులు అందజేశారు. కార్యక్రమంలో మండల పీఆర్‌టీయు అధ్యక్షుడు పర్శరాములు, యుపీఎస్ మండల బాధ్యులు బాలరాజు, డిటిఎఫ్ అధ్యక్షులు అంబటి శంకర్, టీటీఎఫ్ అధ్యక్షులు కుమార్, రమేష్, కిషన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

వేములవాడ : రోడ్డును ఆక్రమించి నిర్మించారంటూ పట్టణంలోని రెండు ప్రైవేటు ఆసుపత్రుల మెట్లు, గద్దెలను నగరపంచాయతీ అధికారులు కూల్చివేశారు. పట్టణంలోని పాత ఎంఆర్‌వో కార్యాలయం వీధిలో ఇటీవల రెండు ఆసుపత్రులను నిర్మించారు. వీటిలో ఒక ఆసుపత్రి ఇప్పటికే ప్రారంభం కాగా, మరో ఆసుపత్రి ఇంకా ప్రారంభం కావలసి ఉంది. ఈ క్రమంలో భవన నిర్మాణ అనుమతి నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును ఆక్రమించి నిర్మించారంటూ గద్దెలు, మెట్లను టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ అంజయ్య నేతృత్వంలో సిబ్బంది కూల్చి వేశారు.



ఆసుపత్రి గద్దెలు కూలుస్తున్న సిబ్బంది

ప్రజావాణికి 10 దరఖాస్తులు

చందుర్తి: తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 10 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్‌ఐ నజీర్ తెలిపారు. భూసమస్యలపై 3, పెన్షన్స్ కోసం 7 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో అరుణ, అధికారులు సలీమ్, రామచంద్రం పాల్గొన్నారు. కొంతమంది అధికారులు హాజరు రిజిస్ట్రార్‌లో సంతకాలు పెట్టి వెళ్లిపోగా మరికొంత మంది అధికారులు హాజరుకాలేదని దరఖాస్తుదారులు పేర్కొన్నారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోనరావుపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు దరఖాస్తులు చేసుకోవాలని హెచ్‌ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం 3వ తరగతిలో 9 సీట్లు, 4వ తరగతిలో 12 సీట్లు, 5వ తరగతిలో 8సీట్లు, తెలుగు మీడియంలో 6 వ తరగతి 11 సీట్లు, 9వ తరగతిలో 10 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. ఇందులో 80 శాతం ఎస్టీ విద్యార్థులకు, 20 శాతం ఇతరులకు కేటాస్తామన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు సెల్ 9490448521లో సంప్రదించాలని కోరారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

చందుర్తి: ప్రతీ మొక్కలను నాటి సంరక్షించాలని సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బండపల్లి, ఎన్గల్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలను సోమవారం ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాములు, లాక్య, కళాకారులు తిరుపతి, పర్శరాములు, దేవయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడలో టీడీపీ నేతల సంబరాలు

వేములవాడ : నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించడంతో వేములవాడలో టీడీపీ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. నేతలు పులి రాంబాబుగౌడ్, ముంజ ఉమేందర్, దమ్మయ్యగారి సాయి తేజ పాల్గొన్నారు

'రోడ్డు వెడల్పునకు సహకరించాలి'

ఇల్లంతకుంట: మెరుగైన రవాణా సౌకర్యాల కోసం చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమానికి గ్రామస్థులు సహకరించాలని ఎంపీపీ గుడిసె అయిలయ్యయాదవ్ సూచించారు. మండలంలోని కేసన్నపల్లె గ్రామస్థులతో సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే రసమయి కృషితో తాళ్లపెల్లి నుంచి కేసన్నపల్లె మీదుగా బీటీ రోడ్డును వేస్తున్నారని అన్నారు. రోడ్డు విశాలంగా ఉండటం వల్ల గ్రామస్థులకే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. పత్తికుంటపల్లె లో కొత్తగా ఏర్పాటు చేయనున్న మురుగునీటి కాల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జుట్టు వినోద్‌తో పాటు వార్డుసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

● విద్యార్థులను అభినందించిన సీఐ శ్రీనివాసరావు

సిరిసిల్ల టౌన్ : పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు పాటుపడాలని సిరిసిల్ల పట్టణ సీఐ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణం అశోక్‌నగర్‌లో వినాయక చవితి నవరాత్రోత్సవాల్లో భాగంగా వివేకనంద విజ్ఞానికేతన్ హైస్కూల్ విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సీఐ శ్రీనివాసరావు మట్టి వినాయకుడికి వి ద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మట్టి, పిండితో వినాయకులను తయారు చేసిన విద్యార్థులను అభినందించి ప్రోత్సహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయానాలతో తయారు చేసిన వినాయకుల విగ్రహాలతో కలిగే నష్టాలను మట్టి వినాయకుల విగ్రహాలతో కలిగే లాభాలను వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రిక్కుమల్ల సంపత్, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు టి బుచ్చిరావు, మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామకమిటీల ఏర్పాటు

ఇల్లంతకుంట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోవాలనే లక్ష్యంతోనే అన్ని గ్రామాల్లో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాశం రాజేందర్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు ముక్కిస కేశవరెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని ముస్కానిపేట గ్రామంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన పార్టీలు ప్రజల ఆశలను వమ్ముచేశాయని విమర్శించారు. ఈసందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులను ప్రకటించారు. సిరికొండకు గాలిమ్, తెనుగువాండ్లపల్లెకు వర్కోలు మల్లయ్య, తిప్పాపూర్‌కు దమ్మని మోహన్, అనంతారంకు వేములవాడ రామచంద్రం, జంగమరెడ్డిపల్లెకు రంగు నరేష్, గొల్లపల్లెకు చంద్రమౌళి, జవారిపేటకు రాజు, ముస్కానిపేటకు స్వామి, రామోజీపేటకు సత్యనారాయణలను నియమించారు. సమావేశంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, బాలపోచయ్య, వడ్డె ఆనందరెడ్డి, పసుల వెంకటి, నక్క మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యువకులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లంతకుంట : యువకులు సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అనంతగిరి గ్రామ యువకులకు సోమవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతోందన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని చేరుకోవాలన్నారు. పట్టుదల ఉంటే సాధించని ఏది ఉండదన్నారు. క్రీడాకారులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామానికి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

● పాదయాత్ర చేస్తున్న లక్ష్మికి ఘన స్వాగతం

సిరిసిల్ల రూరల్: రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలని చాకలి ఎస్సీ సాధన సమితి కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలంటూ చాకలి ఎస్సీ సాధన సమితి కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మీ చేపట్టిన పాదయాత్ర సోమవారం సిరిసిల్ల మండలం ముష్టిపల్లికి చేరుకోవడంతో మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో శ్రీలక్ష్మికి దండలు వేసి స్వాగతం పలకడంతో పాటు ఆమె వెంట చంద్రంపేట మీదుగా సిరిసిల్ల వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో ఆమె అంబేద్కర్, సుభాష్‌చంద్రబోష్ విగ్రహాలకు పూలమాలలు వేసి మాట్లాడుతూ రాష్ట్రంలో 31 జిల్లాలో మహాప్రస్థానం చాకలి మహా పాదయాత్రను చేపట్టి అసెంబ్లీలో తీర్మానం జరిగి పార్లమెంటుకు వెళ్లే వరకు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దూరు తిరుపతి, దండు శ్రీనివాస్, దండు భాస్కర్, కాసర్ల వెంకటేశం తదితరులు ఉన్నారు.

తంగళ్లపల్లిలో టీడీపీ నాయకుల సంబరాలు

తంగళ్లపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంద్యాల బై ఎలక్షన్‌లో టీడీపీ గెలుపొందగా తంగళ్లపల్లి మండల కేంద్రంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఉప ఎన్నిక నిదర్శనంగా నిలుస్తుందని టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కడారి రాంరెడ్డి, గాదె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణంటే ప్రజల సమస్యలు తెలుసుకోవడమే...

● గ్రంథాలయం జిల్లా అధ్యక్షుడు శంకరయ్య ● సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

సిరిసిల్ల టౌన్ : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పర్యావరణకు ఇబ్బందులు ఉంటాయా అన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నర్మాలలో ప్రజాభిప్రాయ సేకరణను అధికారులు నిర్వహిస్తున్నారని, కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి అనవసర విమర్శలు చేస్తున్నారని గ్రంథాలయ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి శంకరయ్య అన్నారు. సోమవారం సిరిసిల్ల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ పరిధిలోని వివిధ వార్డుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ జిల్లా అధ్యక్షుడు శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జిందం చక్రపాణిలు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు సీఎం రిలీఫ్‌ఫండ్ కోసం దరఖాస్తులు చేసు కోగా మంత్రి కేటీఆర్ చొరవతో 10మందికి రూ. 2లక్షల


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

95వేల 800 విడుదలయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి నీళ్లు సముద్రంలో వృథాగా కలిసిపోతున్నాయని ఆలోచించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం వద్ద రీడిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్నారని, కలెక్టర్ అధ్యక్షతన జరుగుతున్న నర్మాలలో ప్రజాభిప్రాయ సేకరణకు రావాలని ముందస్తుగానే సమాచారం ఇచ్చారని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారని అన్నారు. వారానికోసారి సిరిసిల్లకు వచ్చే కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి అక్కడికి రాకుండా టీఆర్ఎస్ నాయకుల అభిప్రాయ సేకరణ అంటూ విమర్శలు చేయడం సరికాదన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే కేకే మహేందర్‌రెడ్డి సభ పెట్టాలని ఆ సభకు ఆయన చుట్టూ ఉండే ఆ నలుగురు తప్ప ఎవరూ రారని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ గుగులోతు రేణ, కౌన్సిలర్లు దార్నం అరుణ, బత్తుల వనజ, టీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, దిడ్డి రాజు, టీఆర్ఎస్వీ నాయకుడు షేక్ సికిందర్‌లు పాల్గొన్నారు.

'లోవోల్టేజీ నివారణకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు'

ఇల్లంతకుంట : లోవోల్టేజీ నివారణ కోసం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని సెస్‌డైరెక్టర్ పుట్కూరి వెంకటరమణారెడ్డి, ఎంపీపీ గుడిసె అయిలయ్యయాదవ్‌లు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని వైశ్యభవనం వద్ద సోమవారం ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలకేంద్రంలో అనేక సంవత్సరాల క్రితం ఉన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వినియోగదారులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. పాతవిద్యుత్ మీటర్ల స్థానంలో మండలంలోని అన్ని గ్రామాల్లో కొత్త మీటర్లు ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సెస్‌సంస్థ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లూజ్‌లైన్లు ఎక్కడైనా ఉన్నట్లయితే దృష్టికి తీసుకురావాలని సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి సంజీవ్, ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, ఉపసర్పంచ్ కూనబోయిన బాలరాజు, ఏఈ కుమారస్వామి, నాయకులు చిట్టి కృష్ణారెడ్డి, కొట్టె వెంకటి, దేవయ్య, కనుకయ్య, ప్రభాకర్, సిబ్బంది రఘుపతిరెడ్డి, రామస్వామి, శ్రీనివాస్‌లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

పూల మొక్కలు భేష్...

తంగళ్లపల్లి: పచ్చదనానికి నిదర్శనం కస్బెకట్కూర్. ఇప్పటికే హరితహారంలో వేలాది మొక్కలు నాటగా తాజాగా పూలు, అలంకరణ మొక్కలు నాటారు. సోమవారం తహసీల్దార్ ఆంజన్న, ఎంపీడీవో మదన్‌మోహన్, ఈవోపీఆర్డీ రవీందర్‌లు సందర్శించి సర్పంచ్‌ను అభినందించి పలువురికి ఆదర్శంగా నిలుస్తోందని కితాబునిచ్చారు. తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్ గ్రామం పరిశుభ్రతలో జాతీయ స్థాయి అవార్డు పొందిన విషయం విదితమే. గ్రామంలో ఎక్కడ చూసిన మొక్కలతో పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. గ్రామ పంచాయతీ ముందు గతంలో గార్డెన్ ఏర్పాటు చేశారు. గ్రామంలో వేలాది మొక్కలు నాటారు. సర్పంచ్ పొన్నం మంజుల లక్ష్మణ్‌గౌడ్ తాజాగా హైద్రాబాద్ నుంచి సుమారు 200వరకు పూలు, అలంకరణ తదితర మొక్కలను తెప్పించి నాటారు. చెట్లకు ట్రీగార్డ్‌ను ఏర్పాటు చేసి సమయానికి నీటిని అందిస్తూ సంరక్షిస్తున్నారు. అధికారులు గ్రామంలో సందర్శించి నాటిన పూల మొక్కలను పరిశీలించి పలు సూచనలు చేశారు.


మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

ఆ స్థలాన్ని మాకే ఇవ్వాలి..

● తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన దివ్యాంగులు


వినతి పత్రం అందజేస్తున్న దివ్యాంగులు

గంభీరావు పేట : గంభీరావుపేట తహసీల్ కార్యాలయం సమీపాన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మా సంఘ భవనానికి ఇవ్వాలని మండల దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని దివ్యాంగుల సంక్షేమ సంఘం భవనంకు కేటాయించాలని 2013 లోనే అధికారులను కోరడం జరిగిందని వినతి పత్రంలో వివరించారు. దీనిపై ఏళ్ల గడిచినా ఎలాంటి స్పందన లేదని అన్నారు.

ఆ స్థలాన్ని మాకే ఇవ్వాలని, లేని పక్షంలో మేము పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పారు. ఆ స్థలంపై ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చేని వెంకటస్వామి, మండల అధ్యక్షుడు గాడిచర్ల రాములు, ఉపాధ్యక్షుడు పెరుక పెంటయ్య వయో వృద్ధుల కమిటీ నాయకులు మైసయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

నేడు సిరిసిల్లలో క్రీడా దినోత్సవ ర్యాలీ

సిరిసిల్ల రూరల్ : జిల్లా కేంద్రంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీని నిర్వహిస్తామని జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి బి అనిల్‌కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10గంటలకు జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రారంభమయ్యే ర్యాలీని కలెక్టర్ కృష్ణభాస్కర్, జేసీ యాస్మీన్ బాషా ప్రారంభిస్తారు. ఈ ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇందులో క్రీడాకారులు, అభిమానులు పాల్గొనాలని అనిల్‌కుమార్ కోరారు.

సెప్టెంబర్ 1న చీకటి దినంగా పాటించాలి

● గొల్లపల్లిలో సీపీఎస్ రద్దు వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


గొల్లపల్లిలో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డి పేట : సీపీఎస్ ఉద్యోగులకు సెప్టెంబర్ 1 చీకటి దినంగా మారిందని ఆరోజు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ కలెక్టరేట్‌ల వద్ద ధర్నా నిర్వహించాలని టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మీస రవి కోరారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల, గొల్లపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం టీఆర్‌టీఎఫ్ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దుకు నిరసన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంగారావు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు రావర్ల విశ్వనాథశర్మ, బచ్చు అశోక్, మధుకర్‌రెడ్డి, లక్ష్మణ్, వే ణుగోపాల్‌రావు, సత్యనారాయణ, మాధవి, భాస్కర్‌రావులు పాల్గొన్నారు.

సిరిసిల్ల టౌన్: సెప్టెంబర్ 1న ఉద్యోగులందరూ పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ నిరసనలు తెలపాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మార్వాడీ గంగారాజు అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణం శివనగర్ బాలుర ఉన్నత పాఠశాలలో బీటీఏ జిల్లా ముఖ్య నాయకులతో జరిగిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి రమేష్, ఉపాధ్యక్షులు బూట్ల కనకయ్య, దేవేందర్, రమేష్, శ్రీనివాస్, దేవరాజు, రాజు, బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామం అంకాపూర్‌గా ఎదగాలి

● రూ. 6500 కోట్లతో పంట రుణాలకు నిధి ఏర్పాటు ● రైతు అవగాహన సదస్సులో మంత్రి ఈటల రాజేందర్



మంత్రి ఈటల, ఎంపీ సుమన్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: రైతులు అనాథలు కాదని, సంఘాలుగా ఏర్పడి శాసించే స్థాయికి చేరాలని, ప్రతి గ్రామం అంకాపూర్‌గా ఎదగాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన రైతు అవగాహన సదస్సుకు హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రైతు సంక్షేమంకోసం పాటుపడుతున్నదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు. గడిచిన రబీ సీజన్‌లో రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 8 వేల కోట్ల రూపాయల విలువలైన 40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బందులు కలుగకుండా సకాలంలో డబ్బులు చెల్లించామన్నారు. రైతులు ఒక సంఘంగా ఏర్పడి తాము పండించిన పంటను గిట్టుబాటు ధరలకు పంట ఉత్పత్తులను అమ్ముకుని ఆర్థిక పరిపుష్టిని సాధించేందుకు సీఎం కేసీఆర్ రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయాలని సంకల్పించాలన్నారు. 15 మందితో గ్రామ సంఘం, 24 మందితో మండల, జిల్లా సంఘం, 42 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటవుతుందన్నారు. గిట్టుబాటు ధరలు పొందేందుకు 500 కోట్లతో నిధి ఏర్పాటు చేశామని, రైతులకు పంట రుణాలు ఇచ్చేందుకు 6,500 కోట్ల నిధులను రాష్ట్ర కమిటీ ప్రభుత్వం కార్పస్ ఫండ్‌గా ఇవ్వనుందన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ రైతుల కోసం ఏమీ చేయడం లేదంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు చిల్లరగా మాట్లాడుతున్నారని, మాది అలాంటి గుణం కాదన్నారు. 2018 జూన్ నాటికి పాత కరీంనగర్ జిల్లా వాటర్ హబ్‌గా, సీడ్, రైస్‌బౌల్ ఆఫ్ తెలంగాణగా మారబోతున్నాయని అన్నారు. రెండు పంటలకు నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు.

మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు కళ

పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విధ్వంసాన్ని పోగొట్టేందుకు సీఎం కేసీఆర్ పరితపిస్తున్నారన్నారు. రైతుల కోసం మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేశామని, సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని, 24 గంటల కరెంట్ ఇస్తున్నామని, 1700 కోట్ల రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ నేతలు ఏడుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, జీవన్‌రెడ్డి తామేదో చేసినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. ఎస్సారెస్పీని ప్రత్యేక శ్రద్ధతో కట్టలేదని మాజీ ప్రధాని దేశంలో పలు ప్రాజెక్టులు కట్టే క్రమంలో ఇక్కడ నిర్మించారే తప్ప ప్రత్యేకంగా కట్టలేదన్నారు. ఎస్సారెస్పీ ఎగువ భాగాన మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ వంటి ప్రాజెక్టులను కడితే చూస్తూ ఊరుకున్నారన్నారు. జూన్ 1 నుంచి ఆగస్టు 15 వరకు కురిసిన వర్షాల వల్ల గోదావరి గుండా 200 టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయని, ఎస్సారెస్పీలోకి 25 టీఎంసీల నీళ్లు కూడా రాలేదన్నారు. ఎస్సారెస్పీకి నీళ్లు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఈ క్రమంలో దానికి జీవం పోసేందుకు సీఎం కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా అని కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపడితే మాజీ మంత్రి శ్రీధర్‌బాబు ఒక గుండాగా ప్రవర్తించారని ఆయన అన్నారు. రామగుండంను ఇండస్ట్రీస్ సిటీగా తీర్చిదిద్దుతామని, త్వరలోనే 6500 కోట్లతో ఒక పరిశ్రమను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. రైతులకు పెట్టుబడులకు ఎకరానికి నాలుగు వేల రూపాయలు ఇవ్వడం చారిత్రాత్మకమని రైతులంతా సంఘటితంగా ముందుకు సాగాలన్నారు.

రైతు సమన్వయ సమితుల ఏర్పాటుతో రైతుల బతుకులు బాగు..

అంతకు ముందు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సమన్వయ సమితిల ఏర్పాటుతో రైతుల బతుకులు బాగు పడతాయన్నారు. గ్రామాల్లో రైతు వికాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి పంట పెట్టుబడుల కింద 4 వేల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో, ఎస్సారెస్పీ పునరుజ్జీవనం జరిగి ఈ ప్రాంతానికి రెండు పంటలకు నీళ్లు వస్తాయన్నారు. పెద్దపల్లి అభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్సీ భానుప్రసాదరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో రైతులకు ఎకరానికి 4 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ చైర్మన్ డాక్టర్ రాకేష్ కుమార్, ఐసీడీఎస్ సమన్వయకర్త మూల విజయారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, జడ్పీటీసీ లంక సదయ్య, టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పల్లె రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని విద్యార్థి దుర్మరణం

● పెద్దపల్లి జిల్లా కొత్తపల్లి వద్ద రోడ్డు ప్రమాదం
● న్యాయం చేయాలంటూ గ్రామస్థుల ధర్నా



కుమార్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

పాలకుర్తి: పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామ బస్టాండ్ వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రోడ్డు ప్రమాదంలో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. సోమవారం ఉదయం 8.30గంటలకు జరిగిన ఈ సంఘటనతో వెంటనే పెద్దఎత్తున గ్రామస్థులు చేరుకున్నారు. దాదాపు ఎనిమిది గంటల పాటు శవంతో ఆందోళనకు దిగారు. దీంతో రాకపోకలకు పూర్తి అంతరాయం కలిగింది. ధర్మారం ఎక్స్ రోడ్డు నుంచి కుక్కలగూడూరుకు వెళ్లే ప్రధాన రోడ్డుపై ఈ ప్రమాదం జరుగడం, బాధితులు ఆందోళనకు దిగడంతో వాహనాలన్నీ బసంత్‌నగర్ మీదుగా తరలించారు. సంఘటన వివరాలు...

కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇతవేని కుమార్ (16) పెద్దపల్లి సింధూర కళాశాలలో ఐటీఐ చదువుతున్నాడు. కుమార్ తండ్రి ఉపాధి కోసం దుబాయ్‌కి వెళ్లాడు. రోజువారీగా కుమార్ సోమవారం ఉదయం కూడా ఐటీఐకి వెళ్లేందుకు కొత్తపల్లి గ్రామం నుంచి కాలినడకన ప్రధాన రోడ్డు వరకు చేరుకుని బస్టాండ్‌లో నిల్చున్నాడు. అదే సమయంలో గ్రామానికి చెందిన గోలాడ లింగయ్య బైక్(టీఎస్ 02 ఈజే 3079)పై పెద్దపల్లికి వెళుతుండడంతో తాను కూడా వస్తానని కుమార్ లిఫ్ట్ అడిగాడు. ఇద్దరు కలిసి బైక్‌పై కొద్ది దూరం వెళ్లగానే మారేడుపల్లికి చెందిన నవయుగ లారీ ట్రాన్స్‌పోర్టుకు చెందిన లారీటిప్పర్(ఏపీ26 ఏ 1172) ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. కుమార్ తలపై నుంచి, లింగయ్య చేతిపై నుంచి లారీ వెళ్లడంతో కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. లింగయ్య తీవ్రగా యాలపాయ్యాడు. ఈ విషయం గ్రామస్థులకు, కుటుంబ సభ్యులకు తెలియగానే పెద్దఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మొదట గుర్తు తెలియని వాహనంగా పోలీసులు భావించారు. అయితే పోలీసులు ప్రమాదంపై వాహనాల తనిఖీ చేయడంతో నవయుగ లారీ ట్రాన్స్‌పోర్టుకు చెందిన లారీగా గుర్తించారు. సంఘటనపై ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఉదయం నుంచి 8గంటల నుంచి వర్షంలో తడుస్తూ సాయంత్రం 5 వరకు ఆందోళన చేపట్టారు. ధర్మారం ఎస్ఐ బాబురావు, పెద్దపల్లి ఎస్ఐ జగదీశ్‌లు బాధిత కుటుంబ సభ్యులను సముదాయించినా వినకుండా ఆందోళన కొనసాగించారు. చివరికి మృతదేహాన్ని పోస్టుమార్టం చేసేందుకు మార్చురీకి తరలించి నవయుగ లారీ ట్రాన్స్‌పోర్టు వారిని పిలిపించి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు చేసిన ఆందోళనకు ప్రజా ప్రతినిధులు, నాయకులు మద్దతు ప్రకటించారు. కుమార్ కుటుంబానికి, గాయపడిన లింగయ్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈసాలతక్కళ్లపల్లి సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, జయ్యారం సర్పంచ్ గంగాధరి రమేష్, కన్నాల సర్పంచ్ సూర సునీతసమ్మయ్య, బీజేపీ నాయకుడు కౌశిక హరి, అయోధ్యసింగ్, కమాన్‌పూర్ జడ్పీటీసీ సంపత్ తదితరులు మద్దతు తెలిపారు. కుమార్ మృతదేహాన్ని పెద్దపల్లి మార్చురీలో భద్రపరిచారు. మంగళవారం కుటుంబ సభ్యులు ఇచ్చే ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకుంటామని బసంత్‌నగర్ పోలీసులు తెలిపారు. కుమారుడు మృతి చెందిన సమాచారం మేరకు దుబాయ్ నుంచి బయలుదేరాడు. మృతుడి తండ్రి వచ్చేంత వరకు మృతదేహాన్ని మార్చురీలో ఉంచనున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆరు వారాల్లో తేల్చండి

చెన్నమనేని పౌరసత్వంపై కేంద్ర హోంశాఖకు సుప్రీంకోర్టు ఆదేశం

వేములవాడ : వేములవాడ శాసనసభ్యుడు చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదంపై ఆరు వారాల్లో తుది నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు కేంద్ర హోం శాఖను ఆదేశించింది. తప్పుడు ధృవీకరణ పత్రాలతో చెన్నమనేని రమేశ్ భారతదేశ పౌరసత్వం పొందాడని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ 2009 జూన్‌లో కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేయడంతో ప్రారంభమైన ఈ కేసు ఎనిమిదేళ్ల కాలంలో వివిధ మలుపులు తిరిగింది. ఏళ్లగా నానుతూ వస్తున్న ఈ కేసుపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం 2016 ఆగస్టు 11న విచారణ జరిపి చెన్నమనేని రమేశ్ పౌరసత్వంపై మూడు నెలల్లోగా తమ నిర్ణయాన్ని హైదరాబాద్‌లోని ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. అయితే తమకు మరింత గడువు కావాలని కేంద్ర హోంశాఖ కోరడంతో సుప్రీం కోర్టు అంగీకరించింది. అయితే ఈ గడువు కూడా పూర్తయినా కేంద్ర హోంశాఖ నుంచి స్పందన లేకపోవడంతో ఆది శ్రీనివాస్ మరోసారి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ జరిపి వచ్చే ఆరు వారాలలో చెన్నమనేని పౌరసత్వ వివాదంపై తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. దీంతో కదలిక లేకుండా ఉండిపోయిన ఈ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చినట్లయింది.

వరకట్నం వేధింపుల్లో కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లికి చెందిన పెద్దమైసన్నగారి పార్వాణి తనను భర్త అశోక్ అదనంగా కట్నం తీసుకరమ్మంటూ వేధింపులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదు రాగా భర్త అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. పార్వాణికి 14 ఏళ్ల క్రితం వివాహమైంది. అశోక్ గొల్లపల్లికి ఇల్లరికం వచ్చాడు. కొంత కాలంగా తన భర్త తనను అదనంగా రూ. 10 లక్షలు కట్నం తీసుకరమ్మని వేధించడంతో పాటు పీకలదాకా మద్యం తాగి చంపుతానని కత్తితో బెదిరించినట్లు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వృద్ధురాలి ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గుండారపు గాలవ్వ (60) అనే వృద్ధురాలు అనారోగ్యం భరించలేక సోమవారం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గాలవ్వ నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతోంది. అంతే కాకుండా తన భర్త వెంకటరెడ్డి సైతం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు వేణు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కల్తీ ఆహార పదార్థాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

● తయారీ చేసిన పదార్థాల సీజ్
● పోలీసుల అదుపులో నిర్వాహకుడు

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలో కల్తీ ఆహార పదార్థాలు, మసాలల తయారీ కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు కొనసాగిస్తున్నారు. సోమవారం పట్టణంలోని తారకరామానగర్ ప్రాంతంలోని కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రంలపై టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జీ ఉపేందర్, టౌన్ ఎస్సై శేఖర్‌ల ఆధ్వర్యంలో దాడులు చేశారు. గణేష్‌నగర్‌కు చెందిన వడ్డెపల్లి రాజేశం అనే వ్యక్తి కొద్ది రోజులుగా తారకరామానగర్‌లో గది అద్దెకు తీసుకుని అల్లం, వెల్లుల్లి పేస్టులతో పాటు గరం మసాల, కొబ్బరిపోడిలను తయారీ చేస్తూ పట్టణంలోని దుకాణాల్లో విక్రయిస్తుంటాడు. ఇటీవల శాంతినగర్‌లోని మసాల తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి కల్తీ మసాలలను తయారీ చేసి ఒర్జీనల్ కవర్లలో ప్యాక్ చేసి విక్రయిస్తుండగా గుర్తించి సీజ్ చేసిన విషయం తెలిసిందే. సోమవారం తారకరామానగర్‌లో మరో ఆహార పదార్థాల తయారీ కేంద్రాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా తయారు చేస్తూ విక్రయిస్తున్నాడని సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆ కేంద్రాన్ని గుర్తించి దాడులు చేశారు. తయారీ కేంద్రంలో 3క్వింటాళ్ల అల్లం, వెల్లుల్లి పేస్టుతో పాటు ధన్యాలు, కొబ్బరిపోడి నిల్వలను స్వాధీనం చేసుకొని నిర్వాహకుడు రాజేశంను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి సోమవారం రాత్రి తహసీల్దార్ రాజు ఎదుట బైండోవర్ చేశారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ నిందితుడి అరెస్టు

గణేశ్‌నగర్: విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలానికి చెందిన శనిగరం రమేశ్‌ను ట్రాన్స్‌కో సీఐ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఐలు పీవీచారి, బి పరశురాములు, పీసీ రవి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 25న శనిగరం రమేశ్ తన ఇంటికి మీటర్ లేకుండా విద్యుత్‌ను నేరుగా తీగలకు వైర్లు తగిలించి వాడుకుంటూ పట్టుబడడంతో మొదటి తప్పుగా భావించి కేసు నమోదు చేసి జరిమానా విధించినట్లు తెలిపారు.

ఈ నెల 26న మరల నిందితుడి ఇంటిని తనిఖీ చేయగా విద్యుత్‌ను వాడుకుంటూ పట్టుబడినట్లు ప్రకటనలో తెలిపారు. దీంతో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

నిధులు లేవు.. విధులూ లేవు...

● నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

కరీంనగర్ టౌన్: నిధులు... విధులు లేక జిల్లా పరిషత్ నానాటికి నిర్వీర్యమవుతున్నది. జడ్పీటీసీలు, ఎంపీపీలు ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోలేక, వారు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టలేకపోతున్నారు. కనీసం కళ్ల ముందు కనిపించే సమస్యలను కూడా పరిష్కరించలేక ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నామని ఆవేదన చెందుతున్నారు. నిబంధనల మేరకు జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు, సర్వసభ్య సమావేశాలను నిర్వహిస్తున్నప్పటికీ ఆయా సమావేశాల్లో చేసిన తీర్మానాలు అమలుకు నోచుకోవడం లేదు. అధికారులు మొక్కుబడిగా హాజరవుతుండడంతో సమావేశాలు నామమాత్రంగానే సాగుతున్నాయి. ప్రతి సమావేశంలో విద్య, వైద్యం, వ్యవసాయం, రైతాంగ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సభ్యులు ఏకరవు పెడుతున్నా వాటికి పరిష్కారం లభించడం లేదు. మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన జరిగే సమావేశంలో మళ్లీ ఇవే అంశాలపై చర్చ జరిగే అవకాశాలున్నవి.

● రద్దయిన బీఆర్‌జీఎఫ్..

స్థానిక సంస్థల్లో భాగమైన జిల్లా పరిషత్‌లకు ప్రభుత్వం ప్రత్యేకించి నిధులు కేటాయించక పోవడంతో అవి నిర్వీర్యం అవుతున్నాయి. గతంలో కేంద్రం నుంచి వచ్చే బీఆర్‌జీఎఫ్ నిధులు ప్రస్తుతం రావడం లేదు. ఆ పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. 14వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చే నిధులను మొత్తం నేరుగా గ్రామ పంచాయతీలకే విడుదల చేస్తుండడంతో జిల్లా, మండల పరిషత్‌లకు నిధులు రావడం లేదు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి ఏడాది నుంచి జిల్లా, మండల పరిషత్‌లకు నిధులు నిలిపి వేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఎస్‌ఎఫ్‌సీ గ్రాంటును మూడేళ్లుగా విడుదల చేయడం లేదు. ఈ గ్రాంటు ద్వారా కరీంనగర్ జిల్లా పరిషత్‌కు ఏటా 4 కోట్ల నిధులు రావాల్సి ఉండగా, గత ప్రభుత్వ హయాంలో విడుదల చేయాల్సిన పెండింగు నిధులను మాత్రమే విడుదల చేశారు. అవి 30 లక్షల వరకు వచ్చాయి. బీఆర్‌జీఎఫ్, 14వ ఆర్థిక సంఘం ద్వారా జడ్పీకి కనీసం 38 నుంచి 42 కోట్ల వరకు నిధులు వచ్చేవి. అవి రాకుండా పోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ నిక్షేపాలు ఎక్కువగా ఉన్నాయి.

గుట్టలను గ్రానైట్ కోసం లీజుకు ఇవ్వడం వల్ల రాయల్టీ, లీజుల రూపేణా గడిచిన పన్నెండేళ్లలో ప్రభుత్వానికి జమ అయిన నిధుల్లో జడ్పీకి 120 కోట్ల రూపాయల వరకు రావాల్సి ఉండగా, 15 కోట్లు మాత్రమే వచ్చాయి. టీఎస్ఎండీసీ నిర్వహిస్తున్న ఇసుక రీచ్‌ల ద్వారా వస్తున్న ఆదాయంలో జడ్పీకి 20 శాతం నిధులు రావాల్సి ఉండగా, జిల్లాల విభజనకు ముందు 80 లక్షల రూపాయల వరకు వచ్చాయి. ఆ తర్వాత నిధులు రాలేదు. సాధారణ నిధి కింద కూడా నిధులు సక్రమంగా రావడం లేదు. జిల్లాలు వేరైనా తర్వాత జడ్పీ వేరు కాకపోయినా, ఆయా జిల్లాల నుంచి జడ్పీలకు జమ కావాల్సిన నిధులు జమ కావడం లేదు. దీంతో జిల్లా పరిషత్‌ల నిర్వహణ కష్టంగా మారింది.

● సమావేశాలకే పరిమితం..

ఏడాది కాలంగా జిల్లా పరిషత్ నుంచి గ్రామాల్లో ఒక్క పని కూడా జరగలేదు. స్టాండింగ్ కమిటీ, సర్వసభ్య సమావేశాలకే పరిమితం కావాల్సి వస్తున్నది. ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మారారు. జడ్పీటీసీ సభ్యులు గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఆయా శాఖల అధికారులు కూడా వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేకించి ఎలాంటి నిధులు విడుదల చేయకపోవడం, జిల్లాల విభజనతో మండలాలు చెల్లాచెదురు కావడంతో జడ్పీ నిర్వీర్యంగా మారింది.

హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: సెప్టెంబర్ 1 న ఉమ్మడి జిల్లా జూనియర్స్(అండర్-19) హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి నర్సయ్య, బి లక్ష్మణ్, పోటీల నిర్వాహకుడు ఐరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని అల్గునూర్ ఐరీస్ వరల్డ్ పాఠశాలలో బాల, బాలికల విభాగాలలో ఈ పోటీలను నిర్వహించనున్నామన్నారు. విజేతలకు బహుమతులను అందించడంతోపాటు సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. పోటీలకు 1-1-1998 తర్వాత జన్మించిన క్రీడాకారులు అర్హులని, ఆసక్తి, అర్హత గల వారు ఎస్ఎస్‌సీ ఒరిజినల్ మెమోతో ఉదయం 9 గంటలకు పీఈటీ నాయుడుకు రిపోర్టు చేయాలని తెలిపారు.

ఎంపీ బాల్కసుమన్ రాజీనామా చేయాలి

● మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

గోదావరిఖని: టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ గోదావరిఖనిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయనందుకు పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ తన పదవికి రాజీనామా చేయాలని మాజీ ఎంపీ, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి ప్రాంతంలో నిమ్స్‌ను తలపించేలా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, దీనిపై సుమన్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. మెడికల్ కళాశాల ఏర్పాటుపై సమన్‌కు చిత్తశుద్ధి ఉంటే పోరాటం చేయాలని తాము పార్టీలకతీతంగా భాగస్వామ్యం అవుతామన్నారు. ఈ ప్రాంతంలో అత్యవసర కేసుల్లో హైదరాబాద్‌కు వెళ్లేలోపు అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రామగుండంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చలకు సిద్ధమని పొన్నం సవాల్ విసిరారు. టీబీజీకేఎస్ వల్ల కార్మికులకు ఒరిగిందేమి లేదన్నారు. గుర్తింపు ఎన్నికల్లో కా ర్మికులు టీబీజీకేఎస్‌ను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మూడేళ్లలో సింగరేణి స్థితిగతులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డి మాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు బడికెల రాజలింగం, గుమ్మడి కుమారస్వామి, కాల్వ లింగస్వా మి, మహంకాళి స్వామి, రవికుమార్, బొంతల రాజేష్, కొలిపాక సుజాత, పెద్దెల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

బీడు భూములు సాగులోకి...

● నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

ధర్మపురి: తెలంగాణలోని బీడు భూములను సాగులోకి తీసుక రావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. మండలంలోని తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లో 3,400 ఎకరాల బీడు భూములకు సాగునీరందించేందుకు రూ. 32 కోట్లతో నూతనంగా నిర్మించిన గోదావరి ఎత్తిపోతల పథకాలను సోమవారం మధ్యాహ్నం ఆయన ప్రారంభించారు. అనంతరం రాయపట్నం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి నీరందించడానికి సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలతో అనేక సాగు నీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు చేపట్టారని ఆయన తెలిపారు. కాళేశ్వరంలో లిఫ్టు చేసి ఎల్లంపల్లి ప్రాజెక్టును నిండు కుండలా మార్చబోతున్నట్లు ఆయన వివరించారు. టూరిజం, మత్స్య సంపద, ఎత్తిపోతల పథకం కింద ఆయకట్టు నదికి అటు ఇటు రైతులకు పెద్ద ఎత్తున నీరందించే అవకాశముందని ఆయన తెలిపారు. ఎస్ఆర్ఎస్‌పీ నింపడం కోసం వేయి కోట్లు ఖర్చు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ఈ పనులు పూర్తయితే లక్షలాది ఎకరాలకు సాగునీరంది రైతుల కష్టాలు తీరుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ హయాంలో మంథని, కాళేశ్వరం ప్రాజెక్టులకు అటవీ అనుమతి లభించలేదని, ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కూడా రాలేదన్నారు. మిడ్ మానేరు ప్రాజెక్టుకు కేవలం 106 కోట్లు ఖర్చు చేసి వదిలిపెట్టారని, ఎల్లంపెల్లి ప్రాజెక్టుకు ఒక లిఫ్టు కూడ బిగించలేదని ఆయన విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని దమ్మన్నపేట, స్తంభంపల్లి, వెలగటూర్ గోదావరి ఎత్తిపోతల పథకాలు మంజూరు దశలో ఉన్నాయన్నారు. ధర్మపురి అక్కపెల్లి చెరువు, జగదేవ్‌పేట జంగల్‌నాల ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ మండలంలోని దొంతాపూర్, ఎడపల్లి, జైనా, రాజారం, తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లో 8,500 ఎకరాల బీడు భూములు సాగులోకి తీసుకరావడం కోసం 80 కోట్లు నిధులు మంజూరు చేయించి ఎత్తి పోతల పథకాలు పారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఐడీసీ రాష్ట్ర చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఐడీసీ ఎండీ సురేష్‌కుమార్, జగిత్యాల ఆర్‌డీవో నరేందర్, ఐడీఎసీ ఎస్ఈ లక్ష్మారెడ్డి, ఈఈ భాషానాయక్, డీఈఈలు కుమారస్వామి, మహేష్‌చందర్‌రావు, ధర్మపురి, వెలగటూర్ జడ్పీటీసీలు బాదినేని రాజమణి-రాజేందర్, గంగుల పద్మ-అశోక్, ధర్మపురి, వెలగటూర్ ఎంపీపీలు కొండపెల్లి మమత, పునుగోటి శ్రీనివాస రావు, దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ అల్లం దేవమ్మ, వైస్ ఎంపీపీ అయ్యోరు రాజేష్‌కుమార్, ధర్మపురి, జైనా పీఏసీఎస్ చైర్మన్లు బాదినేని రాజేందర్, సౌళ్ల నరేష్, వైస్ ఎంపీపీ అయ్యోరు రాజేష్‌కుమార్, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఆసిఫ్, వైస్ చైర్మన్ మ్యాన శంకర్ తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మహిళలకు మరింత భద్రత

- టోల్ ఫ్రీ నెంబర్ 181 అమల్లోకి.
- జిల్లా జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా



ట్రై సైకిళ్లను అందిస్తున్న జాయింట్ కలెక్టర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : మహిళలకు మరింత భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేధింపులకు గురవుతున్న మహిళలు, యువతులు, విద్యార్థినీలకు అభయం కలిగించే దిశగా 181 టోల్ ఫ్రీ నెంబర్‌ను అమల్లోకి తెచ్చారని జిల్లా జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళా హెల్ప్‌లైన్ 181 పోస్టర్‌ను ఆవిష్కరించారు. గృహహింస, లైంగిక వేదింపులు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా వంటి సమస్యల నుంచి రక్షణ పొందడానికి 181 హెల్ప్‌లైన్ ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి వెనకంజ వేసే బాధిత మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ 181ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. మహిళల రీజినల్ అర్గనైజర్ గుగులోతు రేణ మాట్లాడుతూ మహిళలకు అండగా టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రారంభించడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఆర్వో శ్యాంప్రసాద్ లాల్, డీఆర్‌డీవో రవీందర్, డీఐఈవో కంటె రాంచంద్రం, డీఈవో రాధాకిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

● ట్రై సైకిళ్ల పంపిణీ

జిల్లాలోని దివ్యాంగులకు ట్రైసైకిళ్లను జాయింట్ కలెక్టర్ యాస్మిన్ భాషా, మహిళా ఆర్గనైజర్ గుగులోతురేణ, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, సంక్షేమ అధికారి సరస్వతిలు చేతుల మీదుగా అందించారు. జిల్లా కలెకరేట్ అవరణలో స్త్రీ శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లికి చెందిన మల్లాపురం దేవరాజు, శ్రీగాధకు చెందిన బందల పెంటయ్యలకు ట్రైసైకిళ్లను అందించారు.

సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ అమలు చేయాలి



సిరిసిల్లలో ఉపాధ్యాయుల ర్యాలీ

సిరిసిల్ల టౌన్ : సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఉపాధ్యాయులు రోడ్డెక్కి నిరసన ర్యాలీ చేపట్టారు. సోమవారం పట్టణంలోని శివనగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సంఘాల ముఖ్యనాయకులు, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. అనంతరం జాక్టో ఆధ్వర్యంలో పాఠశాల నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో 1లక్ష 20వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు సీపీఎస్ విధానముతో విధులు నిర్వహిస్తున్నారని పదవీ విరమణ అనంతరం ఆందోళనకు గురి అవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జాక్టో జిల్లా నాయకులు కందుకూరి దయానంద్, బోయన్నగారి నారాయణ, పాతూరి మహేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సజ్జనం శ్రీనివాస్, ఆనందరావు, భూక్య హజ్‌నాయక్, యాద రవి, మదన్‌లాల్, ఆర్ వేణుమాదవ్, వోరం సతీష్, బుర్ర కృష్ణప్రసాద్, దేవత ప్రభాకర్, వాసుదేవరావు, రవీందర్, గుర్రం మల్లారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు 30న పరీక్ష

సిరిసిల్ల రూరల్ : జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయాల్లో ఐదో తరగతి ప్రవేశాల కోసం ఈనెల 30న అర్హత పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జాక్వీలీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు. జిల్లాలోని సాంఘిక బాలికల గురుకుల విద్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు చింతకుంటలోని గురుకుల విద్యాలయంలో 30వ తేదీన ఉదయం 11 గంటల నుంచి 12గంటల వరకు పరీక్ష నిర్వస్తామని, ఎంపిక చేయబడిన విద్యార్థుల జాబితాను అదే రోజు సాయంత్రం ప్రకటిస్తామన్నారు. ముందస్తు దరఖాస్తులు లేకుండా నేరుగా పరీక్షకు హాజరు కావచ్చునని జాక్వీలీన్ కోరారు.

పల్లెల్లో పదవుల సందడి

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: పల్లెల్లో కొత్త అలజడి మొదలైంది. అన్నదాతల కష్టాలు తీర్చే పథకాలతో ప్రభుత్వం రైతులను ఆకర్షించే ప్రయత్నం చేస్తుంది. పంటకు పెట్టుబడి సాయం, భూరికార్డుల నవీకరణ, కొత్త పాసు పుస్తకాలు, ప్రణాళికలు రూపొందించుకోవడానికి సమితుల ఏర్పాటును ముందుకు తీసుకవచ్చింది. రైతులు తమ కష్టాలను చర్చించుకోవడానికి, ఏ పంట లు వేయాలి అనే విషయాలపై అంచనాలు వేయడానికి ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రభుత్వం ప్రకటించిన పథకాలను సద్వినియోగం చేసుకోవడం, పంటల సాగు మొదలు కొని ధరల నిర్ణయం వరకు రైతులను సంఘటితం చేసే విధంగా రైతు సమితులను సెప్టెంబర్ 1 నుంచి 9 వ తేదీ వరకు ఏర్పాటు చేసే విధంగా జిల్లా ఇన్‌చార్జీలుగా మంత్రులకు బాధ్యతలను అప్పగించారు.



వ్యవసాయ పనుల్లో మహిళా రైతులు

జిల్లాకు ప్రతినిథ్యం వహిస్తున్న మంత్రి కేటీఆర్‌కే సిరి సిల్లతో పాటు జగిత్యాలను కూడా అప్పగించారు. అ న్నదాతకు మరింత భరోసా కల్పించే విధంగా జిల్లాలో 211 గ్రామ పంచాయతీలు ఉన్న 171 రెవెన్యూ గ్రామాల్లో సమితులను ఏర్పాటు చేయనున్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు నామినేటేడ్ పద్దతిలో జరిగే ఈ పక్రియలో 2,901 మంది రైతులు సమితుల్లో స్థానం పొందనున్నారు.

● సమితుల ఏర్పాటు ఇలా ..

జిల్లాలోని రెవెన్యూ గ్రామానికి ఒకటి చొప్పున రైతు సమన్వయ సమితి ఏర్పాటు చేస్తారు. దీని ప్రకారం జిల్లాలో 171 సమితులు ఏర్పడతాయి. 13 మండలాల్లో ఒక్కొక్క మండల సమితులు, ఒక జిల్లా సమితి ఏర్పాటు చేస్తారు. గ్రామ సమితులో 15 మంది సభ్యులు ఉంటారు. ఇందులో వ్యవసాయం చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళ రైతులకు అవకాశం కల్పిస్తారు. గ్రామ సమన్వయ సమితులను కలుపుకొని మండల సమితి, జిల్లా సమితిని ఏర్పాటు చేస్తారు. తర్వాత రాష్ట్ర స్థాయి సమితి సభ్యుల్లో ఒక కో ఆర్డినేటర్‌ను ప్రభుత్వం నామినేషన్ పద్దతిలో ఏర్పాటు చేస్తుంది. సమన్వయ సమితులకు వ్యవసాయ నోడల్ ఎజెన్సీగా వ్యవహరిస్తుంది. జిల్లాస్థాయిలో కలెక్టర్, జిల్లా నోడల్ అధికారిగా, జిల్లా వ్యవసాయ అధికారి సహాయ అధికారిగా ఉంటారు. మండల, జిల్లా సమితిలో 24 మందికి అవకాశం ఉంటుంది. దీని ప్రకారం జిల్లాలో 171 గ్రామ సమితుల్లో 2,565 మంది రైతులు, 13 మండల సమితుల్లో 24 మంది చొప్పున 312 మంది, జిల్లా సమితుల్లో 24 మంది నియమితులు కానున్నారు. రైతు సమన్వయ సమితులు ఆయా గ్రామాల్లోని రైతులకు బ్యాంక్ ఖాతాలను తెరిపించడం ప్రభుత్వం అందించే పంట పెట్టుబడులను ఖాతాలో జమ అయ్యే విధంగా చూసే బాధ్యతలు ఉంటాయి.

● ప్రతి గ్రామంలో సమితులకు భవనాలు

ప్రభుత్వం ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాను చేయడంతో పాటు పెద్ద ఎత్తున గోదాముల నిర్మాణాలు కూడా చేపట్టింది. వ్యవసాయ యాంత్రికీకరణకు సబ్సిడీతో యంత్రాలను అందిస్తుంది. ప్రతి 5 వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించారు. నీటి వనరులను కూడా అభివృద్ధి చేస్తున్నారు. దీంతో పాటు రైతు సమన్వయ సమితులకు రూ. 500 కోట్ల మూల నిధిని కూడా సమకూరుస్తున్నారు. ఇందులో భాగంగా రైతులు సమావేశం కావడానికి రెవెన్యూ గ్రామాల వారీగా రైతు సమితుల భవనాలను రూ. 16 లక్షలతో నిర్మించే ప్రణాళికలను సిద్దం చేశారు.

● సమితుల్లో గులాబీ రైతులకే అవకాశం

ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు ఇప్పటికే టీఆర్ ఏస్ పార్టీకి చెందిన వారికే దక్కుతున్నాయనే ఆరోప ణలు బహాటంగానే వినిపిస్తున్నాయి. సబ్సిడీ ట్రాక్టర్లు కూడా వారికే అందించారని బహిరంగ చర్చ జరుగు తుండగా రైతు సమన్వయ సమితుల్లో కూడా ఆయా గ్రామాల్లో అధికార పార్టీ నాయకులకే అవకాశం దక్కుతుందని రైతులు భావిస్తున్నారు. ఇప్పటికే అధికార పార్టీతో సంబంధాలు ఉన్న రైతు గ్రామ పె ద్దలు టీఆర్‌ఏస్ నాయకుల చుట్టూ తిరుగు తున్నారు. టీఆర్‌ఏస్ ముఖ్య నాయకులు తమకు అనుకూలమైన వారిని నియమించుకోవడానికి సిద్ద మవుతున్నారు. స్థానిక ఎన్నికలు కూడా దగ్గరలోనే ఉండటంతో రైతు సమితులు కీలకంగా పనిచేసే అవకాశాలు ఉండటంతో జిల్లాలో జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కసరత్తును ప్రారంభించారు.

● భూముల రికార్డులు పక్కా...

ప్రభుత్వం రెండు పంటలకు పెట్టుబడులను అందించే క్రమంలో భూముల రికార్డులన్నింటిని నవీకరణ చేయాడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రతి భూమి ప్రతి అంగుళం లెక్క తేలే విధంగా గ్రామ సభల ద్వారా విచారణ జరిపి వివాదాల్లో ఉన్న భూములను సైతం గుర్తించాలని ప్రభుత్వం భావించింది. జిల్లాలో 211 గ్రామ పంచాయతీ పరిధిలో 1,05,454 హెక్టార్లలో వ్యవసాయ భూమి ఉండగా 80,573 హెక్టార్లలో పంటలు సాగుచేస్తున్నారు. 66వేల 751 మంది రైతులుండగా 1,01,737మంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. వీరికి సంబంధించిన భూములపై సమగ్ర సర్వేను కొనసాగిస్తున్నారు. భూమి వివరాల ఆధారంగా పంటకు ఎకరానికి 4వేల పెట్టుబడి ఇచ్చే పథకం అమల్లోకి వస్తున్న క్రమంలో ఇక నుంచి భూ రికార్డుల వివరాలు సమన్వయ సమితులకు ఖచ్చితంగా తెలియజేస్తారు.

దేశభాషలందు తెలుగు లెస్స

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవరాయలచే, ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని ఆంగ్లేయులచే ప్రశంసలందుకున్న మన మాతృభాష తెలుగుకు ఎంతో ప్రాధాన్యం ఉంది. అమ్మ ఒడిలోని వెచ్చదనంగా అక్షరమై ఎదిగిన తెలుగు భాష మనసులను హత్తుకుపోయింది. తెలుగు భాషలో గ్రాంధిక వాదానికి స్వస్తి చెప్పి వ్యవహారిక వాదానికి నాంది పలికిన ప్రసిద్ధ భాష శాస్త్రవేత్త గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారు.

తెలుగు భాషకు ప్రాచీన హోదా..

ఎందరో తెలుగు భాషావేత్తల కృషితో 2008 అక్టోబర్‌లో తెలుగుకు ప్రాచీన హోదా ఏర్పడింది. గిడుగు రాంమూర్తి పంతులు సవర జాతివారి కోసం పాఠశాలలు పెట్టించాలని ప్రయత్నించారు. భాషా నిఘంటువు, భాషా వ్యాకరణం, వాడుక భాషా ఉద్యమాన్ని నడిపి గిడుగు పిడుగులా పేరు తెచ్చుకున్నాడు.

సుసంపన్నమైన చరిత్ర..

ఒక పెద్ద డబ్బాలో గులకరాళ్లు వేసి డబ డబా వాయిస్తే వచ్చే శబ్దం తమిళంలా.. చిన్న డబ్బాలో నుంచి వచ్చే శబ్దం మళయాలంలా.. ఆ రెండు డబ్బాల నుంచి వచ్చే ధ్వని కన్నడంలా ఉంటుందని ప్రముఖ కవి ద్రావిడ భాషలను పోలుస్తూ.. చమత్కరిస్తూ తెలుగు అక్షరాలు పదాల్లో ఉన్న మాధుర్యం ఏ ఇతర భాషల్లోను ఉండదని పేర్కొన్నారు. అలాంటి తెలుగు భాషకు 2500 ఏళ్ల చరిత్ర సంపన్నమైన సాహిత్యం ఉంది. 1968లోనే భారతీయ అధికార భాషా చట్టం సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. భాషా విధానానికి ఒక తీర్మాణం కూడా చేసింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలు చేసేటప్పుడు ఇంగ్లీష్ లేక హిందీ భాషా జ్ఞానం నిర్ధేశింప బడాలని పేర్కొంది. కేంద్ర



ఉద్యోగాల నియామకాల పరీక్షల్లో భారతీయ భాషలన్నింటిని ప్రవేశ పెట్టాలని తగు మార్గాలు సూచించాలని డాక్టర్ డిఎస్ కోఠారి అధ్యక్షతన కమిటీ సిఫార్సు చేసింది. కానీ రాష్ట్రంలో తెలుగు భాషను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఉన్న నిబంధనలు పాటించడం లేదు. గాంధీజీ 1938లో హరిజన్ పత్రికలో మాతృభాషపై రాసిన వ్యాఖ్యాలివి...'నిరంకుశకుని కి ఉండే అధికారం నాకుంటే మన బాల బాలికలకు విదేశ భాష ద్వారా విద్యాబోధన చేయడం ఈ రోజే నిలిపి వేసేవాన్ని. ఉపాధ్యాయులను, ఆచార్యులను తక్షణం మీడియం మార్పులు జరుపాల్సిందని లేకుంటే ఉద్యోగాల నుండి భర్తరఫ్ చేస్తానని ఆదేశించే వాన్ని ఇది ఒక ఉపద్రవం. దీనికి తక్షణ చికిత్స అవసరం బోధన బాషా ఎట్టి పరిస్థితుల్లోనైనా వెంటనే మార్చి వేయాలి. ప్రాంతీయ భాషలకు అర్హతమైన గౌరవ స్థానం లభించాలి. విదేశ మాధ్యమం వల్ల ఉన్నత విద్యారంగంలో దినదినం పేరుక పోతున్న క్రూరమైన నిరార్ధకత్వం కన్న తాత్కాలికమైన అరాజకత్వానైనా నేను సహిస్తాను.' కానీ ఇంగ్లీష్ మోజులో మన తెలుగు భాష గౌరవాన్ని తగ్గించుకుంటున్నాం.

లక్ష్యాన్ని పూర్తి చేయాలి

●డీఆర్‌డీవో రవీందర్

తంగళ్లపల్లి: హరితహరం లక్ష్యాన్ని సకలంలో పూర్తి చేయాలని డీఆర్‌డీవో రవీందర్ ఆదేశించారు. సోమవారం సిరిసిల్ల మండల పరిషత్ కార్యలయంలో జిల్లా స్థాయి ఏంపీడీవో, ఏపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హరితహరం లక్ష్యం, నాటిన మొక్కలు ఇబ్బందులు తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లడుతు జిల్లాకు హరితహరం లక్ష్యం 80లక్షల మొక్కలు కాగా ఇప్పటికే 59 లక్షలు మొక్కలు నాటినట్లు తెలిపారు. మిగిలిన 21లక్షల మొక్కలు సకలంలో నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాటిని సంరక్షించడంలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏంపీడీవోలు చిరంజీవులు, శ్రీనివాస్, ఓబులేష్, సంధ్యరాణి, సురేందర్‌రెడ్డి, సత్యనారయణ, రవీందర్, ఎపీవోలు నాగరాజు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న డీఆర్‌డీవో



ఎదురుగట్ల వెంకటేశ్వరస్వామి భూమిలో నాటిన పండ్ల మొక్కలు

హరితహారంలో ఆదర్శం..

ఎకరం భూమిలో 1,750 పండ్ల మొక్కల పెంపకం

ఉపాధి హామీలో సామాజిక ప్లాంటేషన్ ఏర్పాటు

వేసవిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న ఎదురుగట్ల గ్రామస్థులు

వేములవాడ టౌన్: హరితహారం కార్యక్రమాన్ని ఆ గ్రామ ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. గతంలో నాటిన మొక్కలు చాలావరకు కనిపించకుండా పోయాయి. సర్పంచ్ సోయినేని లహరి, ఎంపీపీ రంగు వెంకటేశ్ ఆధ్వర్యంలో గ్రామంలోని వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ఆవరణలోని ఎకరం భూమిలో 1,750 పండ్ల మొక్కలను నాటారు. హరితహారంలో నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడుతున్నారు. వాటి బాధ్యతను గ్రామ ప్రజలు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. దీంతో ఆ మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షిస్తూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వేమలవాడ మండలం ఎదురుగట్ల వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలోని ఆరు ఎకరాల భూమిలో గత సంవత్సరం హరితహారం కార్యక్రమంలో భాగంగా గుంతలు తవ్వారు. కలెక్టర్ నీతూ ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ కలిసి మొక్కలు నాటి ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, అంగన్‌వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున పండ్ల మొక్కలను నాటారు. వేసవి కాలంలో మొక్కలను నీరందించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బోరు పైపుల, వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని అందించి మొక్కలను సంరక్షించారు. ప్రస్తు తం నాటిన ఒక్కమొక్క కూడా ఎండి పోకుండా ప్రతీ మొక్కను జాగ్రత్తగా చూసుకుంటున్నారు. గతంలో నాటిన ఉసిరి, అల్లనేరేడు మొక్కలు ప్రస్తుతం కాపునకు వచ్చాయి.



ఉపాధిహామీ నిధులతో సంరక్షణ..

కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద వేంకటేశ్వరస్వామి వారి ఆలయ స్థలంలో మొక్కలు నాటారు. ఉపాధి హామీ, మండల అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మొక్కల సంరక్షణ కింద రూ. 45 వేలు మంజూరు చేశారు. మొక్కల సంరక్షణకు నెలకు రూ.5 వేల చొప్పున పది నెలల పాటు చెల్లించారు. దీంతో గ్రామస్థులు ఉపాధిహామీ అధికారుల ప్రత్యేక సంరక్షణలో మొక్కలు పెరుగుదల సాధ్యమవుతోంది. మరో రెండు సంవత్సరాల్లో ఈ మొక్కలు కాతకు వస్తాయని అధికారులు తెలుపుతున్నారు.

గ్రామస్థుల సహకారంతోనే మొక్కల సంరక్షణ

సోయినేని లహరి, ఎదురుగట్ల, సర్పంచ్



మా గ్రామ ప్రజల, వార్డు మెంబర్‌లు, వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ, మెంబర్ల సహకారంతోనే 1,750 పండ్ల మొక్కలను కాపాడుతున్నాము. వేసవి కాలంలో వాటర్ ట్యాంకర్‌ల ద్వారా, బోరుబావుల ద్వారా నీటిని అందించాము. ప్రస్తుతం మొక్కలు ఏపుగా పెరిగాయి. ప్రజల సహకారంతోనే మొక్కలను సంరక్షిస్తున్నాం. ఉపాధిహామీ ఏపీవో, ఎంపీడీవోల సహకారం కూడా అందింది. మొక్కలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

● సందర్భం...

ఒకటే గమ్యం

● అరకొర వసతులతో అద్భుత ప్రతిభ చూపుతున్న క్రీడాకారులు ● నేడు జాతీయ క్రీడా దినోత్సవం




ధ్యాన్‌చంద్ (ఫైల్)

కరీంనగర్ స్పోర్ట్స్: ఇంట్లో నాన్న తిడితే ఆందోళన.. కళాశాలలో అధ్యాపకులు మందలిస్తే ఆవేదన.. మార్కులు తక్కువస్తే నైరాశ్యం.. ఓడిపోతే వైరాగ్యం.. ఎందుకీ వైపరీత్యం.. ఉక్కులాంటి సంకల్పంతో ముందుకు సాగాల్సిన యువతలో ఎందుకీ నిస్తేజం. జీవితంలో గెలుపు ఓటములు సహజమని.. ఎంత నిబద్ధతతో వ్యవహరిస్తున్నామన్నదే ముఖ్యమని ఎందుకు మర్చిపోతుంది ఈ యువజనం.. చిన్ననాటి పుస్తకాలు, మార్కులు అనే గిరిలో కూరుకుపోతున్న నవతరం గెలుపొస్తే ఆకాశమే హద్దుగా.. ఓడిపోతే పాతాళమే దిక్కుగా వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది.. క్రీడాస్ఫూర్తి లేకపోవడమే అందుకు కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.. పిల్లల్లో జీవితంపై సానుకూల దృక్పథం పెరగడానికి దోహదపడే క్రీడలపై అటు పాలకులకు.. ఇటు తల్లిదండ్రులకు ఉన్న చిన్న చూపు చిన్నారుల్లో, యువతలో అశాంతిని నింపుతోంది. క్రీడల్లో గెలుపు ఓటముల మధ్య తేడా తెలియదు.. ఆటలాడడం వల్ల కలిగే ప్రయోజనమిదే. ఈ నేపథ్యంలో వ్యక్తి జీవితంలో ఇంతటి ప్రాశస్త్యంగల క్రీడల ప్రాధాన్యాన్ని జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా పరిశీలిద్దాం...

● నేపథ్యం...

భారత దేశ హకీ గొప్పదనాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసిన మహా క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్. హకి అనే పదానికి మారుపేరుగా నిలిచిన మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు ఆగస్టు 29న మనం జాతీయ క్రీడా దినంగా నిర్వహించుకుంటున్నాం. మన జాతీయ క్రీడను ప్రపంచ నలుమూలలా వ్యాపింపజేసిన హాకీకి అంతర్జాతీయ ఖ్యాతి నార్జించి పెట్టిన ఆ మహామనిషి ప్రపంచ హాకీ చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచి పోయాడు. ఆయన గౌరవార్థం ఆయన జయంతి రోజు జాతీయ క్రీడా దినంగా ప్రకటించింది.



టీపీఎల్ కబడ్డీ పోటీల వ్యూ(ఫైల్)

మెగా ఈవెంట్లకు వేదికగా జిల్లా...

ఈ సంవత్సరం కరీంనగర్ జిల్లా మూడు మెగా ఈవెంట్లకు వేదికగా నిలిచింది. జిల్లా కేంద్రానికి సమీపంలోని కొత్తపల్లి అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో 62వ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలు, జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలు, జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం, ఎస్సారార్ కళాశాల మైదానాల్లో కరీంనగర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల నిర్వహణతో జిల్లా పేరు జాతీయ స్థాయిలో మారుమ్రోగింది.



అంతర్జాతీయ వేదికపై పతకం అందుకున్న మధుసూదన్(ఫైల్)



అంతర్జాతీయ వేదికపై పతకాలతో అంజన

● జిల్లా క్రీడారత్నాలు...

విభిన్న క్రీడల్లో రాణిస్తూ... జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాష్ట్ర కీర్తిప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారు జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు.

● మాస్టర్ అథ్లెటిక్స్‌లో కీర్తికిరీటం... మధుసూదన్

మాస్టర్ అథ్లెటిక్స్‌లో అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి బహుమతులను అందుకున్న జిల్లాకు చెందిన ఎలగందుల మధుసూదన్ మరింత పట్టుదలతో మలేషియాలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పాల్గొని రజత పతకం సాధించారు. 2012లో మాస్టర్స్ అథ్లెటిక్స్ ప్రారంభించిన మధుసూదన్ అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలను సొంతం చేసుకున్నారు. మలేషియాలోని కౌలలాంపూర్‌లో ఆగస్టులో జరిగిన 31వ అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో 65+ సం వత్సరాల విభాగంలో 5 కిలోమీటర్ల రేస్‌లో రజత పతకం సాధించి జిల్లాకు గర్వంగా నిలిచారు.

● ఆత్మవిశ్వాసమే ఆయుధంగా... అంజన

ఆత్మవిశ్వాసమే ఆయుధంగా జిల్లాకు చెందిన ఇరవెల్లి అంజన జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో జిల్లా, రాష్ట్ర క్రీడా పతాకాన్ని రెపరెపాలడిస్తోంది. ముస్తాబాద్ మండలం పోతుగల్‌కు చెందిన అంజన తన చిన్నతనంలోనే కరీంనగర్ కాంటినెంటల్ బుడోకాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో చేరి శిక్షణ తీసుకుంది. జపాన్, నేపాల్, ఇండోనేషియా, థాయిలాండ్, శ్రీలం, బ్యాంకాక్, మలేషియా, సింగపూర్, తదితర దేశాల్లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో అనేక పతకాలను సాధించింది.

● ఖో-ఖోలో ఎదురేలేని వీరుడు... ఆనంద్

జిల్లాకు చెందిన పండుగ ఆనంద్ ఖో-ఖో క్రీడలో ఎదురులేని వీరుడుగా తన ప్రతిభ చాటుతూ అంతర్జాతీయ వేదికపై భారత్‌కు బంగారు పతకం అందించాడు. ఇల్లంతకుంటకు చెందిన పండుగ ఆనంద్ అప్పటి పీడీ వై మహేందర్‌రావు వద్ద పాఠశాల స్థాయిలో శిక్షణ పొందాడు. అప్పటి నుంచి చేజింగ్‌లో, రన్నింగ్‌లో ఎదురులేని క్రీడాకారుడిగా ఎదిగాడు. లెక్కకు మించి రాష్ట్రస్థాయి, దాదాపు 45 జాతీయ స్థాయి ఖో-ఖో పోటీల్లో పాల్గొని అనేక బహుమతులు అందుకున్నాడు. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరిగిన అంతర్జాతీయ ఖో-ఖో పోటీల్లో భారతజట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి భారత్‌కు బంగారు పతకం సాధించి పెట్టాడు.



ఆనంద్‌ను ప్రశంసాపత్రంతో అభినందిస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)



అంబేద్కర్ స్టేడియం వ్యూ

వసతులు అంతంతే...



నిర్మాణంలో ఉన్న క్రీడా పాఠశాల భవనం

ఆసుపత్రులు కాదు... ఆరోగ్యం కోసం స్టేడియాలు నిర్మించండి... యువతకు ప్రేరణగా నిలిచిన స్వామి వివేకానంద చెప్పిన మాటలివి. నేడు స్టేడియాల నిర్మాణాలను ప్రారంభిస్తున్నారే తప్ప వాటిల్లోని సౌకర్యాలు, కోచ్‌ల నియామకం, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ వంటి వాటిని పాలకులు, అధికారులు విస్మరి స్తున్నారు. దీంతో అవి ఉన్నా లేని విధంగానే మిగులుతున్నాయి. జిల్లాలోని స్టేడియాలు, మైదానాల పరిస్థితి కూడా పాలకులు, అధికారుల అలసత్వానికి, నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

● చూపులకే అంబేద్కర్ స్టేడియం...

అతి పెద్దగా కనిపించే కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియం చూపులకే ఉంది. ఆడుకునే సదుపాయాలు, మెళకువలు, ఆటలు నేర్పే కోచ్‌లు సరిపడా ఇక్కడ లేరు. ఎప్పుడో ఏర్పాటు చేసిన సదుపాయాలు చెప్పుకునేందుకే పనికి వస్తున్నాయి తప్ప ప్రయోజనం అంతగాలేదు. దీంతో ఇక్కడ ఆడుకునే ఆటగాళ్లకు బదులుగా వాకింగ్ చేసే నడివయస్కులే ఎక్కువ దర్శనమిస్తున్నారు. గ్రామీణ క్రీడలైన వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ కోచ్‌లు లేరు.

● ఇండోర్ స్టేడియం ఎందుకో...

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియం నిరుపయోగంగా మారింది. స్టేడియంలో ఫ్లడ్ లైట్లను అమర్చి కొద్దిపాటి సౌకర్యాలను మెరుగుపర్చి ఉపయోగంలోకి తేవడంలో పాలకులు, అధికారులు దృష్టి సారించడం లేదు. ఆడపాదడపా కరాటే, కబడ్డీ లాంటి క్రీడా సంఘాలు సొంత ఖర్చుతో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేసుకుంటూ క్రీడలను నిర్వహిస్తున్నాయి.

● అసౌకర్యాలతో క్రీడా పాఠశాల...

దేశం గర్వించదగ్గ క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన క్రీడా పాఠశాలలో అసౌకర్యాలే రాజ్యమేలుతున్నాయి. శిక్షణ వరకు బాగానే ఉన్నా వసతి, పాఠశాల తరగతుల సదుపాయాలు అధ్వానంగా మారాయి. 5 కోట్ల రూపాయల వ్యయంతో ఉజ్వల పార్కు సమీపంలో ఈ పాఠశాల కోసం ప్రారంభించిన భవనాల నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి.

● క్రీడేతర కార్యక్రమాలకే ఆర్ట్స్ మైదానం...

జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఉన్న ఆర్ట్స్ కళాశాల మైదానం(పూలే మైదానం) క్రీడేతర కార్యక్రమాలకే పరిమితమవుతుంది. దీంతో నిత్యం క్రీడలతో, క్రీడాకారులతో సందడిగా ఉండాల్సిన ఈ మైదానం జిల్లా అధికారులకు ఆర్థిక లాభాన్ని అందించే అడ్డాగా మారింది. ఈ మైదానాన్ని క్రీడలకే పరిమితం చేయాలని పలుమార్లు క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకునే నాయకులు, అధికారులు కరువయ్యారు.



ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఎగ్జిబిషన్



క్రీడలతో మానసిక ఉల్లాసం..ఆరోగ్యం..

కళ్యాణ్‌నగర్: క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు దేహదారుఢ్యానికి దోహదపడుతాయి... ఉత్సాహవంతులైన యువతీ యువకులను వివిధ క్రీడారంగాల్లో ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. అంతేకాకుండా ఉపాధి మార్గాలకు దారి చూపుతోంది. జిల్లాలో ప్రభుత్వం, సింగరేణి క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పిస్తోంది. భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్‌చంద్ జయంతి రోజు ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం జరుపుతున్నారు. ధ్యాన్‌చంద్ హాకీక్రీడలో ఎన్నో విజయాలు సాధించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తి

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ఆసక్తి పెరిగింది. గ్రామాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, షటిల్, అథ్లెటిక్స్, స్కేటింగ్, బాస్కెట్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్‌లో మెరుగ్గా రాణిస్తున్నారు. శిక్షకుల కొరతతో వారు పోటీల్లో వెనుకబడుతున్నారు.



గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియం

జిల్లాలో క్రీడా మైదానాల కొరత

క్రీడలకు నిలయంగా ఉన్న జిల్లాలో క్రీడా మైదానాల కొరత ఉంది. మండలానికో మినీ స్టేడియం నిర్మాణం కార్యరూపం దాల్చలేదు. సింగరేణి ఏరియా ప్రాంతంలో గోదావరిఖని, యైటింక్లయిన్‌కాలనీ, సెంటినరీకాలనీల్లో సింగరేణి యాజమాన్యం మైదానాలు ఏర్పాటు చేసి క్రీడాకారులకు శిక్షణనిస్తోంది. ఎన్‌టీపీసీ యాజమాన్యం తమ పరిధిలో క్రీడామైదానాలను ఏర్పాటు చేసుకొంది.


శిక్షణతో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు

కరాటే మొండయ్య, శిక్షకుడు, గోదావరిఖని



సింగరేణి జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో మూడు దశాబ్దాలకుపైగా క్రీడాకారులకు శిక్షణనిస్తున్నాను. కరాటేతో పాటు బాస్కెట్ బాల్, వాలీబాల్, స్కేటింగ్, క్యారమ్స్, చెస్‌లలో క్రీడాకారులను తయారు చేశా. సింగరేణి యాజమాన్యం సహకారంతో 2000 సంవత్సరం నుంచి పోలీస్, ఆర్మీ అభ్యర్థులకు శిక్షణనిచ్చా. ఇప్పటి వరకు 500మంది ఉద్యోగాలు పొందారు.

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ► ....
2. DEIS ► ....
3. WLLA ► ....
4. DERI ► ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ► ....
2. తరంనిరం ► ....
3. లపాపొడి ► ....
4. చపందార ► ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.



